www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి<br>YADADRI BHUVANAGIRI | సంపుటి: 1<br>VOLUME : 1 | సంచిక: 272<br>ISSUE : 272 | శుక్రవారం, 27 ఫిబ్రవరి, 2026<br>THURSDAY, FEBRUARY 26, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి<br>EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8<br>PAGES : 8 | వెల: 5-00<br>RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై
## 100 రోజుల కార్యక్రమం: సీఎస్



2 లో..



## యాక్షన్ ప్లాన్ 99 రోజులు

- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రత్యేక కార్యాచరణ
- అమలుకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి
- సభ్యులుగా మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొంగులేటి
- పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, వైద్యం, విద్యా విభాగాల్లో ప్రణాళికలు
- త్వరలో సబ్ కమిటీ తొలి భేటీ

2 లో..

# 100 పబ్లిక్ స్కూళ్లు

## రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో.. ఈ ఏడాదే ప్రారంభించాలి

- 'క్యూర్'లో సకల సౌకర్యాలతో సర్కారీ బడులు.. ఏడాదిలో పూర్తి కావాలి
- ఏఐపై టీచర్లు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ..
- విద్యాశాఖ సమీక్షలో సీఎం
- త్వరలో హార్వర్డ్ వర్సిటీతో ఎంసీహెచ్ఆర్‌డీ ఒప్పందం
- గిట్టనివారు న్యాయస్థానాలకు వెళ్లి గ్రూప్-1ను ఆపాలనుకున్నారు
- ప్రభుత్వ అధికారులు విలువలు, బాధ్యతలు విస్మరించొద్దు
- నేనే మీకు ఐఏఎస్, ఐపీఎస్ పదోన్నతుల పత్రాలిస్తా
- గ్రూప్-1, 2 అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 100 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ 100 పాఠశాలలూ ఉండాలని సీఎం ఆదేశించారు. గురువారమిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రూప్ 1, 2 నూతన అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యకు చిరునామాగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు ఎంత వ్యయమైనా వెనకాడేది లేదని స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో నిర్మించాలని ఇంజనీర్లను ఆదేశించారు. క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 సమీకృత పాఠశాలల నిర్మాణం ఏడాదిలో పూర్తి కావాలన్నారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ వంటి బడుల్లో ఉండే అన్ని వసతులూ ఈ సమీకృత పాఠశాలల్లో ఉండాలని స్పష్టం చేశారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 స్కూళ్లు; అదనపు తరగతులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో రాజీ పడొద్దని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలని సీఎం సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు.. పాఠశాలలు, కళాశాలలను సందర్శించి వసతుల కల్పన, మిగతా 2లో..

పాస్ మార్కు..
# 45%

- ఉన్నత విద్యా సంస్థల్లో 50 శాతం
- 11వ తరగతి బోర్డు పరీక్ష రద్దు చేయాలి
- ఎప్‌సెట్ పరీక్ష కూడా వద్దు.. ఇంటర్ మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ ప్రవేశాలు
- నర్సరీ నుంచే విద్యా హక్కు చట్టం అమలు చేయాలి
- టీచర్లకు ఆటోమేటిక్ పదోన్నతుల విధానం వద్దు
- ఉపాధ్యాయుల పనితీరుపై ఐదేళ్లకోసారి సమీక్ష.. ఫెయిలైతే సర్వీసు నుంచి డిస్మిస్
- నర్సరీ-పీజీ వరకూ ఇంగ్లిష్ మీడియం తప్పనిసరి
- ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీలు రద్దు చేసి సర్కారులో విలీనం చేయాలి
- విద్యా కమిషన్ సిఫారసులు
- సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక అందజేత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45 శాతానికి పెంచాలి! 11వ తరగతిలో బోర్డు పరీక్షను రద్దు చేయాలి! ఎప్‌సెట్ పరీక్షను రద్దు చేసి.. ఇంటర్ మార్కుల ఆధారంగానే ఇంజనీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలి! ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ పదోన్నతులు వద్దు. ఐదేళ్లకోసారి పనితీరు అంచనా వేయాలి. అది మెరుగ్గా ఉంటేనే పదోన్నతి. లేకపోతే డిస్మిస్! నర్సరీ నుంచే అంటే మూడేళ్ల వయసు నుంచే విద్యా హక్కు చట్టాన్ని మిగతా 2లో..



## మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన విజయ్, రష్మిక

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి చేసుకున్నారు. గురువారం ఉదయం 10.10 గం.లకు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో చాలా తక్కువ మంది కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల మధ్య ఈ పెళ్లి వేడుక జరిగింది. ఈ ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం మరో సారి పెళ్లి వేడుక జరిగింది.

రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం
# విధ్వంసకర పాలన

- పేదలకు ఇళ్లు నిర్మిస్తామని హామీలిస్తూ.. కూల్చివేస్తోంది
- హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో పలుచోట్ల పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయం
- వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటాం
- కూల్చిన చోటే ఇళ్లు నిర్మించి ఇచ్చే వరకు పోరాటం: కేటీఆర్



"రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగిస్తోంది. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని హామీలిస్తూ.. కూల్చివేస్తోంది. హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో.. పలు జిల్లాల్లో పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయం. ఖమ్మంలోని వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది"
– కేటీఆర్
(బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

2 లో..

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

- 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగించిన హైకోర్టు
- జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిటిషన్ దాఖలు
- పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది బర్కత్ అలీ ఖాన్

2 లో..

మూసీ గోస-బీజేపీ భరోసా
# పరామర్శ యాత్ర

- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బలవంతపు చర్యలను నిలిపివేయాలి
- బాధితులకు న్యాయం చేయాలి
- బీజేపీ చీఫ్ రామ్‌చందర్‌రావు డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవేరి 26:

కాంగ్రెస్ ప్రభుత్వపు బలవంతపు కూల్చివేతలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన "మూసీ గోస – బీజేపీ భరోసా" పరామర్శ యాత్ర ప్రస్తుతం మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్వహించారు.గురువారం ఉదయం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ్ చందర్‌రావు బాపూఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి యాత్రను ప్రారంభించారు. అనంతరం మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులతో ముఖాముఖి సమావేశమై, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కార్యక్రమం పేరుతో ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాల ఆవేదనను తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బలవంతపు చర్యలను నిలిపివేసి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం యాత్ర గంధంగూడ, విఘ్నేశ్వర కాలనీ, కేకే కాలనీ ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఇళ్లను కోల్పోతామన్న భయంతో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ, బీజేపీ వారి పక్షాన నిలబడుతుందని రాష్ట్ర అధ్యక్షుడు భరోసా కల్పిస్తున్నారు. అలాగే గండి మైసమ్మ ఆలయ సమీపంలో మూసీ నది పరివాహక ప్రాంతాన్ని మిగతా 2లో..

# 45మంది ఐఏఎస్‌ల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్
- సాధారణ పరిపాలన శాఖ బాధ్యతలు రాహుల్ బొజ్జాకు అప్పగింత
- రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్ నియామకం
- ఆర్థిక, ప్రణాళికా విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బాధ్యతలు
- దేవాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఎం.హనుమంతరావుకు అప్పగింత




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 45 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ బదిలీలలో భాగంగా అత్యంత కీలకమైన సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) బాధ్యతలను రాహుల్ బొజ్జాకు అప్పగించారు. ఆయన జీఏడీ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తూనే, బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలను కూడా చూసుకోనున్నారు. సీనియర్ అధికారుల బాధ్యతల్లోనూ ప్రభుత్వం పలు మార్పులు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్‌ను, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించింది. ఆర్థిక మరియు ప్రణాళికా విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బాధ్యతలు చేపట్టనుండగా, దేవాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఎం.హనుమంతరావుకు (దేవదాయ శాఖ కమిషనర్) అప్పగించారు.ప్రజల సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి. దివ్యను నియమించడం గమనార్హం. కేవలం సచివాలయ స్థాయిలోనే కాకుండా జిల్లాల పాలనలోనూ ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. పలు జిల్లాల కలెక్టర్లను మారుస్తూ తీసుకున్న నిర్ణయంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి నియమితులయ్యారు. ఈ భారీ బదిలీల ద్వారా పాలనలో కొత్త ఉత్తేజం తీసుకురావాలని ప్రభుత్వం మిగతా 2లో..



## రేవంత్ హయాంలో ప్రజలకు ప్రశాంతత కరువైంది

- ఎప్పుడు ఎవరి ఇల్లు కూలగొడతారు..
- ఎవరి భూములు గుంజుకుంటారు..
- ఎప్పుడు అనగారిన వర్గాల మీద దాడులు జరుగుతాయో అని బిక్కుబిక్కుమంటూ బ్రతికే పరిస్థితి వచ్చింది
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

2 లో..

సంపుటి: 1 సంచిక: 272 వార్త వేదిక సూర్య ‖ శుక్రవారం, 27 ఫిబ్రవరి, 2026 ‖

# 100 పబ్లిక్ స్కూళ్లు

ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. కృత్రిమ మేధ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచే దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, అధ్యాపకులకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏఐతో ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్పులు తెలుసుకుని, మన విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా సన్నద్ధత ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

పాఠశాలల్లో అల్పాహారం అందించాలి..

2026–27 విద్యా సంవత్సరం నుంచే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్) అందించాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై అధికారులు, హరేకృష్ణ మిషన్ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. అల్పాహారంతో పాటు ప్రతి విద్యార్థికీ పాలు అందజేయాలని, వాటిని విజయ డెయిరీ నుంచి సేకరించాలని చెప్పారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలని.. అందులో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలని సీఎం తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. కాలం చెల్లిన కోర్సులను తొలగించాలన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీ కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకూ నిధులు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఇప్పటికే ఉస్మానియా వర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మిగతా వర్సిటీలకు ఎన్ని నిధులు కావాలనేదానిపై నివేదిక ఇవ్వాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డిని ఆదేశించారు.

విలువలు, బాధ్యతలు మరవొద్దు

అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ బృందంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ త్వరలో ఎంవోయూ చేసుకోనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్ నుంచి ప్రొఫెసర్లు హైదరాబాద్ వచ్చి ఎంసీహెచ్ఆర్‌డీలో శిక్షణ ఇస్తారని చెప్పారు. గ్రూప్–1, 2 నూతన అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. మీరంతా మొన్న విద్యార్థులు, నిన్న నిరుద్యోగులు, నేడు తెలంగాణ ప్రభుత్వ అధికారులని చెప్పారు. ప్రజాపాలనను 4 కోట్ల మంది ప్రజలకు అందించడానికి శిక్షణ పూర్తి చేసుకుని, ప్రజా సేవకు సంసిద్ధులయ్యారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ.. ఆధిపత్యాన్ని సహించరని సీఎం గుర్తుచేశారు. అలాంటి గడ్డపై పుట్టి పెరిగి.. నేడు గ్రూప్–1, 2 అధికారులుగా మారారంటూ నూతన అధికారులను అభినందించారు. ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల స్ఫూర్తి గుర్తు పెట్టుకొని బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలపై అవగాహన ఉన్న వాళ్లను చైర్మన్‌గా, సభ్యులుగా నియమించామని చెప్పారు. గతంలో మాదిరిగా ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మే అవకాశం లేకుండా చేశామన్నారు. తమ ప్రభుత్వం నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చిందని చెప్పారు. కానీ, గ్రూప్–1కు ఎంపికైన అభ్యర్థులకు ఆ ఆనందం 24 గంటలు కూడా ఉంచకుండా, కోట్లు పెట్టి ఉద్యోగాలు కొన్నారని ఆరోపిస్తూ.. గిట్టని వాళ్లు కోర్టుకు వెళ్లారని మండిపడ్డారు. అయినా తమ ప్రభుత్వం గ్రూప్–1 అభ్యర్థులకు అండగా ఉండి, సుప్రీంకోర్టు వరకు వెళ్లి కొట్లాడిందన్నారు. ''పేదరికమంటే ఏంటో తెలిసిన మీరు.. అధికారులయ్యాక విలువలను, బాధ్యతలను మరిచి మనిషిగా పతనం కావద్దు. ఆఫీసుకు వెళ్లే ముందు ప్రతి ఒక్కరు, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన, నిజాయితీ గల ఎస్.శంకర్‌ను తలుచుకోవాలి. మీ సహాయం కోరుతూ పేదవాళ్లు వస్తుంటారు. ఆ సమయంలో మీ తల్లిదండ్రులను తలుచుకోవాలి. ఆ పేదవారికి సంక్షేమ పథకాలను చేరవేసే బాధ్యత మీదే'' అని సీఎం పేర్కొన్నారు. తల్లిదండ్రులను విస్మరించే ప్రభుత్వ అధికారుల జీతంలో 10–15 ు కోత విధించేలా రానున్న బడ్జెట్ సమావేశాల్లో చట్టం చేయబోతున్నామని రేవంత్ తెలిపారు. నేడు గ్రూప్–1 కేడర్‌లో కొలువుల్లో చేరుతున్న వారు ఎనిమిదేళ్లు నిబద్ధతతో పని చేస్తే ఐఏఎస్, ఐపీఎస్ ర్యాంకులను అందుకునే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ రోజు కూడా తానే సీఎంగా ఉండి పదోన్నతి పత్రాలను అందిస్తానని తెలిపారు. అనంతరం శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ చూపిన అధికారులకు పతకాలను అందజేశారు.

# యాక్షన్ ప్లాన్ 99 రోజులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పాలన, విధానాల అమలు, అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించి ఓ చైర్మన్, ముగ్గురు సభ్యులతో క్యాబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ చైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులుగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. మార్చి 1 నుంచి జూన్ 9వ తేదీ మధ్య ఈ యాక్షన్ ప్లాన్ అమలు కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా శాఖల వారీగా వివిధ విభాగాల్లో చేపట్టాల్సిన పనులు, వాటి వివరాలు, 99 రోజుల వ్యవధిలో వాటిని ఎలా పూర్తి చేయాలనే అంశంపై క్యాబినెట్ సబ్ కమిటీ పని చేయనుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేయాల్సిన అభివృద్ధి పనులు, తాగు నీరు, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సబ్ కమిటీ దృష్టి సారించనుంది. అలాగే వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్యపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టనుంది. ఇందుకోసం అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులతో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుంది. ఈ యాక్షన్ ప్లాన్‌పై సీఎం రేవంత్ రెడ్డి నుంచి ఇప్పటికే సూచనలు ఉన్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, కార్పొరేషన్ల పరిధుల్లో ఎక్కడెక్కడ ఏయే పనులు చేపట్టాలి, అత్యవసర పనులు ఏంటి, వాటికయ్యే ఖర్చు సహా దీర్ఘకాలిక పనుల వివరాలను సిద్ధం చేస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంతోపాటు రహదారుల మరమ్మతులకు సంబంధించిన వివరాలను కూడా యాక్షన్ ప్లాన్‌లో పొందుపర్చనున్నారు. అలాగే జూన్ నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవనున్న నేపథ్యంలో ఈలోపే పాఠశాలల మరమ్మతులు, కల్పించాల్సిన మౌలిక వసతులపైనా దృష్టి పెడుతున్నారు. ఇలా శాఖల వారీగా వచ్చిన నివేదికలను క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలిస్తుంది. ప్రతిపాదిత పనులకు అయ్యే ఖర్చులు, ముందుగా చేపట్టాల్సిన పనులేంటి తదితర అంశాలపై కమిటీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఆయా పనుల పూర్తికి అవసరమయ్యే నిధుల ఏర్పాటుపైనా సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. కాగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనుల జాబితాలు ఓ కొలిక్కి వస్తున్న నేపథ్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం త్వరలో ఉండనుందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మరోపక్క, పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇటీవలే పాలకవర్గాలు ఏర్పాటైన నేపథ్యంలో పాలకవర్గ సభ్యులకు యాక్షన్ ప్లాన్‌పై అవగాహన కల్పించి, పనుల నిర్వహణలో వారిని కూడా భాగస్వామ్యం చేయనున్నారు.

28న సీఎం అధ్యక్షతన కార్యదర్శుల సమావేశం: సీఎస్

రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులపై 99 రోజుల కార్యాచరణను చేపట్టనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ఈ కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెల 28న నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. మార్చి 1న జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహిస్తామని చెప్పారు. మార్చి 2 నుంచి జూన్ 9వ తేదీ వరకు అభివృద్ధి పనుల అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి, మంత్రులు ప్రారంభిస్తారని, ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలని చెప్పారు. ఇక, పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అవగాహన ఒప్పందాల(ఎంఓయూ) పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని వివిధ శాఖల కార్యదర్శులను సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూల విషయంలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఓ యంత్రాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సీఎస్ సూచించారు.

## పోక్సో కేసులో ఇద్దరికి శిక్ష, జరిమానా

రాజన్న సిరిసిల్ల

మైనర్ బాలిక పై బలవంతపు వేధింపుల (పొక్సో) కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2000/–రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ గురువారం రోజున తీర్పు వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను 2021 సంవత్సరంలో వరుసకి అన్న అయిన మైనర్ బాలుడు బలవంతపు వేధింపులకు గురి చేసాడు. బాలుడి తండ్రి జానీ, నానమ్మ పొచవ్వలు ఎవరికైనా చెప్తే చంపేస్తాం అని బాధితులని బెదిరించారు. విషయం పై బాధితురాలి యెక్క తల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది.

## 45మంది ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తోంది. ప్రభుత్వం జిల్లా యంత్రాంగంలో మార్పులతో పాటు కీలక శాఖల్లో ఉన్న అధికారులను కూడా ట్రాన్స్‌ఫర్ చేసింది ప్రభుత్వం. ఇప్పటి వరకు పరిశ్రమల, ఐటీ శాఖ స్పెషల్ సెక్రటరీగా ఉన్న సంజయ్‌కుమార్‌ను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు మార్చారు. పంచాయతీ రాజ్ శాఖలో ఉన్న శ్రీధర్‌ను ఐటీ, పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీగా తీసుకొచ్చారు. దీంతోపాటు మైనింగ్, జియాలజీ శాఖ బాధ్యతలను ఆయనకు అదనంగా కేటాయించారు. రాహుల్‌బొజ్జాను సాగునీటి శాఖనుంచి సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆయనకు బీసీ సంక్షేమ శాక అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆ శాఖ బాధ్యతలు చూస్తున్న ఈ శ్రీధర్‌ను సాగునీటి పారుదల శాఖకు మార్చారు.

ఆర్థిక, విద్యుత్ శాఖల్లో మార్పులు

ప్రభుత్వానికి అత్యంత కీలకమైన ఆర్థిక శాఖలో కూడా మార్పులు చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కోఆర్డినేషన్ సెక్రటరీగా ఉన్న గౌరవ్ ఉప్పల్‌ను ఆర్థిక, ప్రణాళిక శాఖ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆయనకు తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విద్యుత్ రంగంలో సంస్కరణల్లో భాగంగా ముషారఫ్ అలీ ఫరూఖీని కొత్తగా ఏర్పాటు చేయనున్న మూడో డిస్కమ్‌కు సీఎండీగా నియమించారు. జితేష్ వి. పాటిల్‌ను టీజీఎస్పీడీసీఎల్ సీఎండీగా నియమించారు.

జిల్లా కలెక్టర్లకు స్థాన చలనం

ప్రభుత్వంలోని కీలక శాఖల్లోనే కాకుండా జిల్లా కలెక్టర్లను కూడా ప్రభుత్వం మార్చింది. పది జిల్లాలకుపైగా కలెక్టర్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. జిల్లా యంత్రాంగంలో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా విజయేంద్ర స్థానంలో కుష్బూ గుప్తాను నియమించింది. కరీంనగర్‌కు పమేలా సత్పతి స్థానంలో కొత్త కలెక్టర్‌గా చిత్రా మిశ్రాకు బాధ్యతలు అప్పగించారు. యాదాద్రి భువనగిరికి హనుమంతరావు స్థానంలో అనురాగ్ జయంతిని తీసుకొచ్చారు. మెదక్ జిల్లాకు రాహుల్ రాజ్ స్థానంలో ప్రతిమ సింగ్‌ను తెచ్చారు. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్‌ను బదిలీ చేసి చాహత్ బాజ్‌పాయ్‌కి ఛాన్స్ ఇచ్చారు. వికారాబాద్‌లో ప్రతీక్ జైన్ స్థానంలో దీపక్ తివారీని నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా అంకిత్‌ను జితేష్ వి పాటిల్ స్థానంలో తెచ్చారు. నారాయణపేట జిల్లాకు సిక్తా పట్నాయక్ స్థానంలో ప్రతీక్‌జైన్‌ను బదిలీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రజావాణి కార్యక్రమా నికి స్టేట్ నోడల్ ఆఫీసర్‌గా డి. దివ్యను నియమించారు. అదన పు నోడల్ ఆఫీసర్‌గా ఎం సురేందర్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంతోష్‌బిఎంను దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా ఎం.హ నుమంతరావును ప్రభుత్వం నియమిం చింది. ఆయనకు గోదా వరి పుష్కరాల స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్ప గించింది.

## మూసీ గోస–బీజేపీ భరోసా పరామర్శ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ప్రభు త్వ చర్యలపై వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేస్తున్నారు.మూసీ శుద్ధి పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని, అభివృద్ధి ప్రజల కన్నీళ్లపై నిర్మించకూడదని బీజేపీ స్పష్టం చేస్తోంది. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)–ఫిబ్రవరి 26:

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం: సిఎస్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)–ఫిబ్రవరి 26:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాల యం లో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరయ్యారు.

## పాస్ మార్కు.. 45శాతం

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలి!.. విద్యా శాఖలో సంస్కరణలు తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసిన నివేదికలోని కొన్ని ముఖ్య అంశాలివి. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పీఎల్ విశ్వేశ్వర్ రావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి గురువారం సీఎంను కలిసి తెలంగాణ విద్యా విధానంపై తాము రూపొందించిన నివేదికను సీఎం రేవంత్‌కు సమర్పించారు. అమెరికా, వియత్నాం, మలేసియా దేశాల్లో పర్యటించడంతోపాటు వివిధ దేశాలు, రాష్ట్రాల్లో అత్యుత్తమ విధానాలను పరిశీలించి నివేదిక రూపొందించినట్లు వివరించారు. గత 14 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పర్యటించి బడుల నుంచి ఇంజినీరింగ్ కాలేజీల వరకు అన్ని విద్యా సంస్థలను పరిశీలించి, తల్లిదండ్రులతో సమావేశమైన అనంతరం నివేదిక రూపొందించామని ఆకునూరి మురళి తెలిపారు. ''ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి 5వ తరగతి పుస్తకంలోని పాఠాలు చూసి కూడా చదవలేకపోతున్నాడు.

1920 ప్రభుత్వ బడుల్లో ఒక్క విద్యార్థి కూడా లేడు. 36 శాతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో టీచర్ ఒక్కరే.. యూనివర్సిటీల్లో 80 శాతం బోధనా సిబ్బంది పోస్టులు ఖాళీ. 86 శాతం కాలేజీలకు న్యాక్ గ్రేడ్ లేదు. ఇలా విద్యారంగం అధ్వానంగా ఉంది. ఉద్యోగాలకు సరిపడే చదువులకు దూరంగా బోధన కొనసాగుతోంది. విద్యా శాఖలో వెంటనే సంస్కరణలు అమలు చేయాలి'' అని సీఎం రేవంత్ రెడ్డిని కమిషన్ కోరింది. నివేదికలోని ఒక్కో అంశంపై చైర్మన్ మురళి సుదీర్ఘంగా వివరించారు. శ్రద్ధగా విన్న సీఎం.. ఆయా అంశాలపై పలు సూచనలు చేశారు. చట్టబద్ధత కల్పించాల్సిన అంశాలు, వచ్చే ఏడాది నుంచి అమలు చేయదగిన వాటిపై నివేదిక రూపొందించే బాధ్యతను ప్రభుత్వ సలహాదారు కేశవరావు నేతృత్వంలోని కమిటీకి అప్పగించారు. నివేదికలోని అనేక అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారని ఆ తర్వాత మీడియా సమావేశంలో మురళి తెలిపారు.

నివేదికలోని కీలక అంశాలివే..!

ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ పదోన్నతులు ఉండకూడదు. వారి పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఉండాలి. ఉపాధ్యాయుల పనితీరును ఐదేళ్లకోసారి అంచనా వేయాలి. దాని ఆధారంగా ఆ ఉపాధ్యాయునికి నివేదిక అందజేయాలి. పనితీరు మెరుగుపర్చుకోవడానికి రెండేళ్లు సమయం ఇవ్వాలి. అప్పటికీ తీరు మెరుగుపడకపోతే సర్వీసు నుంచి డిస్మిస్ చేయాలి. పనితీరు మెరుగ్గా ఉంటేనే ప్రమోషన్లు ఇవ్వాలి. ఇక నుంచి నియమించే ప్రతి ఉపాధ్యాయుడికి దీనిని అమలుచేయాలి. బీఎడ్‌ను పునర్వ్యవస్థీకరించాలి. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు ప్రైమరీ బీఎడ్, 6–12వ తరగతి వరకు సెకండరీ బీఎడ్ ప్రవేశపెట్టాలి. డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ రద్దు చేయాలి.

అన్ని పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు చేయాలి. తెలుగు/ఉర్దూ, ఇంగ్లిష్, హిందీ బోధించాలి. నర్సరీ నుంచి యూనివర్సిటీ వరకు బోధనా మాధ్యమం ఇంగ్లిష్ ఉండాలి. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ ప్రవేశపెట్టాలి. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, సిబ్బంది నియామకం, వసతుల కల్పన, పర్యవేక్షణకు పాఠశాల జిల్లాలను ఏర్పాటు చేయాలి. మధ్యాహ్న భోజనానికి ప్రతి వారం చెల్లింపులు చేయాలి. అంచనాలు, చెల్లింపులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించాలి. ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలి. వాటికి ప్రత్యేక అనుమతులు తప్పనిసరి చేయాలి.

పది, 11, 12వ తరగతుల్లో వరుసగా మూడేళ్లు బోర్డు పరీక్షలతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. అందుకే, 11వ తరగతిలో బోర్డు పరీక్షను రద్దు చేయాలి. అలాగే, ఎప్‌సెట్ పరీక్షను కూడా రద్దు చేసి ఇంటర్ మార్కుల ఆధారంగానే ఇంజినీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలి. పాఠశాల విద్యా శాఖ, ఇంటర్ బోర్డులను రద్దు చేయాలి. ఒకే బోర్డుగా విలీనం చేయాలి. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కనీస ఉత్తీర్ణత మార్కులను పాఠశాల స్థాయిలో 35 నుంచి 45 శాతానికి; ఉన్నత విద్యా సంస్థల్లో 35 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. విశ్వవిద్యాలయాల కార్యనిర్వాహక మండలిని పునర్నిర్మించాలి. చైర్మన్‌గా వీసీ ఉండాలి. వైస్ చాన్సలర్ నియామకానికి మాజీ సీఎస్, ముగ్గురు రిటైర్డ్ వీసీలతో సెర్చ్ కమిటీ నియమించి ఎంపికను పారదర్శకంగా చేపట్టాలి. వర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేయాలి. డిమాండ్ ఉన్న కోర్సులను రెగ్యులర్‌గా మార్చాలి. లింగ్డో కమిటీ సిఫార్సుల మేరకు విద్యార్థుల ఎన్నికలు నిర్వహించాలి. అన్ని జిల్లాల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అనుబంధంగా వసతి గృహం ఏర్పాటు చేయాలి.

ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. వాటిని రద్దు చేసి ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలి. పాలిటెక్నిక్, ఐటీఐలతో ఉద్యోగాలు పొందే వారి సంఖ్య తక్కువగా ఉంది. ఆ కోర్సులు పూర్తవగానే ఉద్యోగం లభించేలా వీటిని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుబంధంగా మార్చాలి. జాతీయ విద్యా విధానంలో కొన్ని మంచి నిర్ణయాలు కూడా ఉన్నాయి. వాటిని అమలు చేయాలి. విద్యా హక్కు చట్టం ప్రస్తుతం 6–14 చిన్నారులకు అమల్లో ఉంది. దీనిని 3–18 ఏళ్ల వయస్కులకు అమలు చేయాలి. అన్ని రెసిడెన్షియల్ కాలేజీల విద్యా సంస్థలను ఒకే సంస్థగా చేయాలి. ఇందుకు తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీగా ఏకీకరించాలి. గిరిజన సంక్షేమ శాఖ కింద 1–5 తరగతులు నడుపుతున్న మినీ గురుకులాలలను రద్దు చేయాలి.

రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో గతేడాది ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ఘన విజయం సాధించిందని ఆకునూరి మురళి ముఖ్యమంత్రికి తెలిపారు. ''రెండు అంగన్‌వాడీలతోపాటు సమీపంలోని 4 ప్రభుత్వ పాఠశాలలన్నీ కలిపి ఐదున్నర ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేశారు. నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ కూడా ఉన్నాయి. కొత్త భవనంలో అన్ని వసతులు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించడంతో ప్రవేశాలు 150 శాతం పెరిగాయి. విద్యార్థుల సంఖ్య 640 నుంచి 1605కి పెరిగింది. వీరిలో 694 మంది ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చారు'' అని సీఎంకు వివరించారు. అన్ని వసతులూ ఉన్నందున విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలు కూడా పెరిగాయని చెప్పారు. దాంతో, ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం విధ్వంసకర పాలన


ఖమ్మం, (వార్త వేదిక సూర్య)–ఫిబ్రవరి 26:

''రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగిస్తోంది. పేదలకు ఇళ్లు నిర్మిస్తామని హామీలిస్తూ.. కూల్చివేస్తోంది. హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో.. పలు జిల్లాల్లో పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయం. ఖమ్మంలోని వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది'' అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నివాసాలను అధికారులు తొలగించగా.. ఆ ప్రాంతాన్ని గురువారం కేటీఆర్ సందర్శించారు. ఇళ్లు కోల్పోయిన పేద కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఖమ్మం అంబేద్కర్ భవన్ పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులను కలిసి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా, అనంతరం విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. వెలుగుమట్లలో ఇళ్లను కోల్పోయిన పేదల పక్షాన అసెంబ్లీ, శాసన మండలి సమావేశాల్లో ప్రస్తావిస్తామని, సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి బీఆర్ఎస్ లీగల్ టీం న్యాయం కోసం పోరాడుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని బాధితులకు వెలుగుమట్లలోనే ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఏతప్పు లేకపోతే ఆర్డీవోను ఆకస్మికంగా ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. బాధితులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందని,అక్కడే ఇళ్లు నిర్మించాలన్న డిమాండ్‌తో కలిసివచ్చే పార్టీలతో తెలంగాణ ఉద్యమ తరహా పోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, 'కేటీఆర్‌కు మా బాధలు చెప్పనియ్యరా? బాధితులను కలవకుండా అడ్డుకుంటున్నారు' అంటూ వెలుగుమట్ల బాధితులు బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాడర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు ప్రశాంతత లేదు

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)–ఫిబ్రవరి 26:

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు ప్రశాంతత లేదని, ఎప్పుడు ఎవరి ఇల్లు కూలగొడతారు..ఎవరి భూములు గుంజుకుంటారు..ఎప్పుడు అనగారిన వర్గాల మీద దాడులు జరుగుతాయో అని బిక్కుబిక్కుమంట్ బ్రతికే పరిస్థితి వచ్చింది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆందోళన వ్యక్తం చేసారు.ఢిల్లీ లోని తెలంగాణా భవన్ లో మీడియా సమావేశం లో మాట్ల;ఆడుతూ .నాటి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణ వరకు 70 సంవత్సరాల కాలంలో రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిలు ఉండి ఉంటే హైదరాబాదులో కొన్ని వందల బస్తీలు మాయం అయ్యేవి. అందులో పేదలు ఉండే ఆస్కారం లేకుండా పోయేది. వాజ్పేయి నగర్, వెంకటస్వామి నగర్, అంజయ్య నగర్, బద్దం బాల్రెడ్డి నగర్, టైగర్ నరేంద్ర నగర్ ఇలాంటి బస్తీలే ఉండకుండా పోయేవి. ఆనాడు హైదరాబాద్ కు శ్రీకాకుళం, విజయనగరం, కరీంనగర్, అదిలాబాద్ నుంచి పొట్ట చేత పట్టుకుని జీవనం కోసం వచ్చి అసైన్మెంట్ భూములలో, దేవాలయ భూములలో, ప్రభుత్వ భూములలో, భూధన్ భూములలో గుడిసెలు వేసుకొని.. 60 గజాలు 80 గజాల్లో ఇల్లు కట్టుకొని 50 ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి స్థితి ఈరోజు లేకుండా పోయింది. ఖమ్మంలో భూధన్ భూములలో బ్రతకడానికి వచ్చిన పేదలు గుడిసెలు వేసుకొని రేకుల షెడ్డులు వేసుకొని జీవిస్తా ఉంటే అకారణంగా, చెప్పాకుండా, నోటీసులు ఇవ్వకుండా ఇంటికి ఒక డీసీఎం పంపించి.. యుద్ధభూమిని తలపించే పద్ధతిలో పదివేల మంది పోలీసులతో ప్రజల మీద చేసిన దాడి ఇల్లు కూలగొడుతున్న తీరు మహిళలు పెట్టిన కన్నీరు పద్ధతి పిల్లలు కూడా మా ఇల్లు కూలగొట్టకండి కార్చిన కన్నీళ్ల సాక్షిగా తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకుంటుంది. ఈ ప్రభుత్వానికేనా, ఈ పార్టీకేనా, ఈ ముఖ్యమంత్రికేనా మేము మద్దతు ఇచ్చింది అనే పరిస్థితి వచ్చిందన్నారు.



# గుడిపల్లి మండలం ఘనిపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం

### కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని గుడిపల్లి మండల పరిధిలోని గన్నపల్లి గ్రామంలో బుధవారం జరిగిన అగ్నిమాపక సంఘటన పైన గుడిపల్లి మండల పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంఘటన జరిగిన ఇంటిని పరిశీలించినారు అదేవిధంగా మండల అధికారులు మరియు మండల రెవెన్యూ అధికారి మధుసుహాసిని ఎంపీడీవో అండాలు ఆర్ఐ సత్య రాజ్ గనిపల్లి , గ్రామ సర్పంచ్ గుదారి మల్లిక వెంకటేశ్వర్లు గ్రా మ కార్యదర్శి రాంచంద్రు, ఉప సర్పంచ్ మాసరం శ్రీను గార్లు, పర్యవేక్షించారు.

**షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె పూర్తిగా దగ్ధం**

దాదాపు రూ.10 లక్షల నగదు మరియు బంగారం కాలిపోయినట్టు యజమాని భిక్షం వెల్లడించారు. రోజువారీగా బిందెలు,సర్వలు అమ్ముకుంటూ జీవనం సాగించే చిన్న వ్యాపారి ఈ ప్రమాదంతో తీవ్ర నష్టాన్ని చవిచూశారు. గ్రామస్తులు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ ఈ ఘటన చాల భాదాకరమని వెల్లడించారు. బాధాతప్త హృదయాలను ఓదార్చారు వారికి క్వింటాల్ బియ్యం కావలసిన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నేతృత్వంలో కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కల్పిస్తామని మండల నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇంకా మీ అండగా ప్రజా ప్రతినిధులు, అధికారులు అండగా ఉంటామన్నారు.






### శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలకు
## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ఆహ్వానం



**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య)**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మార్చి3న జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని ఆ,ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ కోరారు. గురువారం ఈ మేరకు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు పాలోజు శేఖరాచారి ఉన్నారు.

## చిలుకూరు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు సహకరిస్తూ
### అందుబాటులో ఉంటా : మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 26( వార్త వేదిక సూర్య )**



స్థానిక సంస్థల ఎన్నికల్లో మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామ ప్రజలు కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా చిలుకూరు గ్రావస్తులు అభిమానించి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గరుకు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ భగవంతుడు నాకు అన్ని విధాలుగా ఇచ్చాడని గ్రామంలో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి అడుగు పెట్టానని నేను రాజకీయాల్లోకి వచ్చింది ఏదో ఆశించి కాదని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే వచ్చానని నాకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అదేవిధంగా అందుబాటులో ఉంటూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను గ్రామంలో ఉన్న అర్హులందరికీ అందేలా చూసుకుంటానని ఆయన తెలిపారు.



## గుడి నిర్మాణానికి బోరు వేయించిన కంచి బిందు రాములు

**వలిగొండ: ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య)**

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో నూతనంగా నిర్మింపదలచిన శ్రీ సీతారామచంద్రస్వామి నూతన గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా గ్రామ నాయకులు కంచి బిందు- రాములు బోరును వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి బోరు నుండి నీరు పుష్కలంగా రావడంతో ఆ సీతారామచంద్రస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలను ఎల్లప్పుడూ సుభిక్షంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుగ్గ మనోజ్, ఈదుల నరేష్, బుగ్గ శ్రీనివాస్,రామలింగం బుగ్గ నాగేందర్ పచ్చిమట్ల ముఖేష్ బుగ్గ శివ, వడ్లకొండ శివకుమార్ మేకల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి చామల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన
## మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు




**మోత్కూరు, ఫిబ్రవరి 26 ( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఛైర్మెన్,వైస్ చైర్మెన్ పీఠం ధక్కించుకోగా, గురువారం చైర్మెన్, వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అందరూ హైదరాబాద్ లోని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసాలలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్లసోమిరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి చామల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మోత్కూరు ప్రజలు మిమ్మల్ని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని, ప్రతినిత్యం ప్రజలతో మమేకమై భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని వారిని ఆకాంక్షించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉన్నందున మోత్కూరు మున్సిపాలిటీకి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మెన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, పల్లెర్ల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల రాములు, మొగుళ్ళ అనురాధ. శ్రీనివాస్ రెడ్డి, గనగాని శైలజ నర్సయ్య, పన్నాల శ్రీవిద్య, శ్రీనివాస్ రెడ్డి, బీసు శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నగేష్ పాల్గొన్నారు.

## మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి ప్రయాణికులకు నరకయాతన



**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య) :**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మోత్కూరు బిగుండాల ప్రధాన రహదారి బిక్కేరు వాగు పై సుమారు 4 దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ సింగిల్ లైన్ బ్రిడ్జి తో నిత్యం వేలాదిమంది ప్రయాణికులు,ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాటి రోజుల్లో సింగిల్ బ్రిడ్జితో తొలగిన ఇబ్బందులు నేడు. పెరుగుతున్న జనాభా..మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికుల వాహనాల రద్దీ రోజురోజుకు తీవ్రం కావడంతో ఈ సింగిల్ బ్రిడ్జి పై ప్రయాణం నల్లేరు పై నరకయాతన మారింది. మాజీ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా గాధరి కిశోర్ కుమార్, ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ లు సాక్షాత్తు అసెంబ్లీలో గగ్గోలు పెట్టినా సదరు ఉన్నతాధికారులకు,సంబంధిత మంత్రులకు కనికరం లేకుండా పోయింది. గత 3 నెలల క్రితం స్వయంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి ఈ రోడ్డు వెంట గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి వెళ్ళినప్పుడు సైతం మోత్కూరు బ్రిడ్జిని డబల్ లైన్ బ్రిడ్జి గా మార్చేందుకు ప్రతిపాదనలు పంపమని ఆదేశించినా..అధికారులల్లో మాత్రం చలనం లేకుండా పోయింది. ప్రతినిత్యం ఈ బ్రిడ్జి పై ట్రాక్టర్ లు,ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, పత్తి లోడ్ డి సి ఎం లు,భారీ వాహనాలు ఒక వైపు వస్తుంటే...మరో వైపు ఆ వాహనాలు చూసి అక్కడే నిలిసిపోవాల్సి పరిస్థితి ఏర్పడింది..దీంతో ప్రయాణికులకు సమయాభావంతో పాటు నిత్యం ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో సైకిళ్ల పై బావుల వద్దకు వెళ్లే వ్యక్తులకు బ్రిడ్జి ఎల్కి రక్షణ గోడ లేకపోవడంతో పలుమార్లు వాహన ప్రయాణికులు బ్రిడ్జి పై నుండి కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన లు సైతం ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ నుంచి వరంగల్ జిల్లా కి వెళ్లాలంటే మోత్కూరు మీదుగా దూరం సైతం తక్కువ ఉండడంతో ఈ రహదారి వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతిథులు చొరవ చూపి ఈ బిక్కేరు బ్రిడ్జిని రెండు వరుసలు చేయాలని పలువురు కోరుతున్నారు.

## కుల దురహంకార దాడులను ఖండించండి



సిపిఎం మండల కార్యదర్శి బిబిగుండు వెంకటనర్సు

**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య) :**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కులవివక్షత కారణంగా రజక కులస్థులపై జరిగిన దాడిని ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ఖండించాలని, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 8 దశాబ్దాలు కావొస్తున్నా దేశంలో ఇంకా ఎక్కువ,తక్కువ కులాలంటూ వివక్ష కొనసాగడం దారుణమన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న దేవాలయం టికెట్ లేకుండా ప్రవేశించారనే కారణంతో రజక కులస్థులపై కుల దురహంకారులు దాడిచేసి రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు. దళితులు, బీసీలు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఘటనను అన్నివర్గాలు ఖండిస్తున్నప్పటికి, ప్రజా సంక్షేమం ధ్యేయం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరమని అన్నారు. ఈ ఘటనకు బాద్యులైన ఎంతటి వారైనా వెంటనే అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి 10లక్షల ఎక్స్ గ్రేషియా ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, పానుగుళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలంలో పాత వాహనాన్ని 50వేలు ధక్కించుకున్న లింగయ్య





**మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య)**

మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని గత 6 నెలల క్రిందట మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురుకు చెందిన ధరావత్ గణేష్ అనే వ్యక్తి హైదారాబాద్ నుంచి మోత్కూరు మీదుగా నల్ల బెల్లాన్ని పాత కారులో ఏడున్నర క్వింటాల (7.50) అక్రమంగా తరలిస్తుండగా మోత్కూరు ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ పాత వాహనాన్ని గురువారం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి సమక్షంలో ఈ వాహనాన్ని. వేలం పాట నిర్వహించారు. ఈ కారు వేలంలో మోత్కూరు చెందిన పలువురు పోటీ పడగ మహబూబాద్ జిల్లా నెల్లికుదురు చెందిన గుగులోతు లింగయ్య అనే వ్యక్తి ఈ వేలంలో 43వేలు పాట పాడగా ఈ వాహనంపై ఉన్న జీఎస్టీ కలిపి 70,40 ఉందని, జివిస్టితో కలిపితే 50, 740 ధక్కించుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశంలో ఆయన వెంట మోత్కూరు ఎక్సైజ్ సి.ఐ. రవిచంద్రారెడ్డి ఉన్నారు.

# కర్ణాటక నుంచి నాగార్జున సాగర్‌కు సాగుతున్న బుద్ధ దమ్మ పాదయాత్ర

**కర్ణాటక నుంచి నాగార్జున సాగర్‌కు సాగుతున్న బుద్ధ దమ్మ పాదయాత్ర (3వ దమ్మ పాదయాత్ర) ప్రపంచ శాంతి, బుద్ధ సందేశాలను ప్రచారం చేసే లక్ష్యంతో జరుగుతోంది. ఇది ఫిబ్రవరి 2న కల్బుర్గి (గుల్బర్గా) సిద్ధార్థ బుద్ధవిహార్‌లో ప్రారంభమై, మార్చి 1న బుద్ధవనం (నాగార్జున సాగర్) చేరుకుంటుంది.**

**దేవరకొండ ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లిలో కొండమల్లేపల్లి మండలానికి పాదయాత్ర చేరుకోవడం జరిగినది ప్రస్తుతం (ఫిబ్రవరి 26, 2026) ఈ పాదయాత్ర తెలంగాణలో సాగుతోంది, ఇటీవల సంగారెడ్డి, హైదరాబాద్ (హుస్సేన్ సాగర్, మహాబోధి విహార్) ప్రాంతాల దాటింది. సుమారు 100-150 మంది భారత, థాయ్‌లాండ్ బౌద్ధ భిక్షువులు, ఉపాసకులు పాల్గొంటున్నారు; రోజుకు 15 కి.మీ. నడుస్తూ స్థానికులతో మాట్లాడుతూ బోధిస్తున్నారు

**మార్గం**

**కర్ణాటక:** కల్బుర్గి → ఉప్లాన్, కురికోట, మారగుట్టి, లాల్దారి, కప్పార్గం, మన్నెకెల్లి మడిగి (తెలంగాణ). తెలంగాణ సంగారెడ్డి సికింద్రాబాద్ (18 ఫిబ్) ఉప్పల్, త్రికయంజాల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మాల్, చింతపల్లి, కొండమల్లేపల్లి, అంగడిపేట, పెద్దవూర మార్చి 1న బుద్ధవనం. మొత్తం 400 కి.మీ

**చేరిక, ఏర్పాట్లు**

చేరిక వివరాలు అధికారికంగా ప్రకటించలేదు; భిక్షువులు, భక్తులు స్థానికంగా చేరుకుని పాల్గొంటున్నారు. హైదరాబాద్ నుంచి బస్సు/ట్రైన్ (మచిలీపట్నం) ద్వారా నాగార్జున సాగర్ (144 కి.మీ., 28 కి.మీ. మచిలీపట్నం నుంచి). మార్చి 2న నాగార్జునకొండ మ్యూజియం, 3న ప్రార్థనలు ఉన్నాయి. స్థానిక సర్పంచులు, ప్రజలు సహకరిస్తున్నారు

**బుద్ధవనం**

నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం బౌద్ధ హెరిటేజ్ పార్క్, మహా స్థూపాలు, ధ్యానవనం, బుద్ధ పాదాలు ఉన్నాయి. ఇక్ష్వాకు వంశం, ఆచార్య నాగార్జునుడి సంబంధిత చారిత్రక ప్రదేశం.

**పాదయాత్ర రోజువారీ షెడ్యూల్ ఏమిటి**

బుద్ధ దమ్మ పాదయాత్ర (3వ దమ్మ పాదయాత్ర) రోజువారీ షెడ్యూల్ పూర్తి అధికారిక టైమ్‌లైన్ ప్రకటించబడలేదు, కానీ ప్రధాన మైల్‌స్టోన్లు ఇలా ఉన్నాయి. రోజుకు 15-20 కి.మీ. నడుస్తూ, మధ్యాహ్నం భోజనం తర్వాత కొనసాగి సాయంత్రం ఆగి రాత్రి ఉంటారు

**కీలక తేదీలు**

ఫిబ్రవరి 2: కల్బుర్గి (కర్ణాటక) ప్రారంభం
ఫిబ్రవరి 5 మారగుట్టి నుంచి లాల్దారి ఆగిపోయారు
ఫిబ్రవరి 6 లాల్దారి నుంచి కప్పార్గం
ఫిబ్రవరి 9-10 మడిగి (తెలంగాణలోకి ప్రవేశం).
ఫిబ్రవరి 18 సికింద్రాబాద్ మహాబోధి బుద్ధవిహార్ (హుస్సేన్ సాగర్ సందర్శన తర్వాత, ఒక రోజు ఆగి)
మార్చి 1 బుద్ధవనం చేరుకోవడం.
మార్చి 2 నాగార్జునకొండ మ్యూజియం సందర్శన.
మార్చి 3 బుద్ధవనంలో ప్రత్యేక ప్రార్థనలు

**ప్రస్తుతం (ఫిబ్రవరి 26)**

హైదరాబాద్ (కుకట్‌పల్లి, ఇస్నాపూర్, భెల్ ప్రాంతాలు) దాటి ఉప్పల్ వైపు సాగుతోంది. తదుపరి ఉప్పల్, త్రికయంజాల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మాల్, చింతపల్లి, కొండమల్లేపల్లి, గురువారం రోజున బహుజన్ సమాజ్ పార్టీ నుంచి పాల్గొనడం జరిగింది జుట్టు సతీష్ నల్గొండ.




# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**పూస శ్రీనివాస్**



(యాదాద్రి భువనగిరి బ్యూరో) ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య

తెలంగాణ కోసం త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎన్నికల సమయములో ఇచ్చిన వాగ్దానములను నెరవేర్చాలని "తెలంగాణ ఉద్యమకారుల సంఘం" రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరినారు. గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్.వి. హోటల్లో ఉద్యమకారుల సమావేశములో మాట్లాడినారు. తెలంగాణ రాష్ట్రం కోసం నిరాహార దీక్షలు, రైల్రోకోలు, జైలుకు పోయిన ఉద్యమకారులకు రేవంత్రెడ్డి మాట ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారులకు 250 చ. గజాల స్థలం, పెన్షన్ రూ॥3000, హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పారని తెలంగాణ హైకోర్టు కూడ ఇండ్ల స్థలం, పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించినదని, వెంటనే ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి అత్యవసర మంత్రివర్గ సమావేశము ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మాణం చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని పూస శ్రీనివాస్ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు, ముష్కె జయపాల్రెడ్డి, డి.ఎస్. మాణిక్యమ్మ, పంజాల శ్రీనివాస్ గౌడ్, కొడిమాల కృష్ణ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, గొర్ల లక్ష్మణ్, ఊదరి బాలమల్లేష్ యాదవ్, బండిరాజుల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# 28న నాంపల్లి జరిగే యాదవ సంఘం నిర్వహించే ప్లీనరీ విజయవంతం చేయాలి

మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య)



ఈనెల 28న నాంపల్లి లోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశం జరుగుతుందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ యాదవులు విద్యా, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో పూర్తిగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాను అత్యధికంగా ఉన్న యాదవుల రంగాలలో ఎదిగేందుకు ఈ సమావేశం నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఇటీవల సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన యాదవ విజేతలకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయన వెంట యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య ఉన్నారు.

# మహేశ్వరం కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కురుమ సంఘం అధ్యక్షుడిగా జోరల శ్రీశైలం కురుమ**



మహేశ్వరం ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ బీరప్ప మంఖాలమ్మ గుడి మహేశ్వరం మండల కురుమ సంఘం అధ్యక్షులు పోల్కం బాలయ్య కురుమ, ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మహేశ్వరం పెద్ద కురుమ ఆశనగారి మల్లేష్ కురుమ సెల్వోజీ పోల్కం రవి కురుమ మహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ జోరల రమేష్ కురుమ, కుల పెద్దల సమక్షంలో మహేశ్వరం నూతన గ్రామ అధ్యక్షుడిని మొత్తం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా జోరల శ్రీశైలం కురుమ ఉప అధ్యక్షులుగా ముచ్చంతల మహేందర్ కురుమ కాట్నం రాఘవేందర్ కురుమ , ప్రధాన కార్యదర్శిగా మిద్దింటి బాలరాజ్ కురుమ , కోశాధికారిగా పోల్కం మహేందర్ కురుమ మరియు ఒగ్గు శ్రీకాంత్,ను ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీకి ముఖ్య సలహాదారులుగా పోల్కం బాలయ్య కురుమ , పోల్కం కిష్టయ్య కురుమ మిద్దింటి యాదగిరి కురుమ గారు కాట్నం పర్వతాలు కురుమ, ఒగ్గు శ్రీశైలం కురుమ తదితరులు నియమించబడ్డారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ కుల బాంధవులందరూ పాల్గొన్నారు,

# ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఏడుగురు గౌర్హాజరు



మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య)

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రథమ పరీక్షలో జనరల్ గ్రూపులకు చెందిన 361 మంది విద్యార్థులకు 355 మంది హాజరయ్యారని,ఇందులో ఆరుగురు ఒకేషనల్ గ్రూపులలో 95 మంది విద్యార్థులకు 94 మంది హాజరయ్యారని ఒక్కరూ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ పి.విజయలక్ష్మి, డి.ఓ. కవిత తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.





# జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):

దేవరకొండ భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యతాభావం, సేవా గుణం మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా, టీమ్వర్క్, క్రమశిక్షణ (డిసిప్లిన్), ఆత్మవిశ్వాసం వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రధాన శక్తి అని పేర్కొన్న ఆయన, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడతాయని, యువత స్పోర్ట్స్ పట్ల ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి



నర్సింహ, నేరేడుగొమ్ము మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పాప నాయక్, మాజీ కౌన్సిలర్ జయప్రకాష్, సర్పంచులు కొర్ర రాంసింగ్, బాబురాం నాయక్, లక్పతి, రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వదిన గొంతు కోసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని రాస్తారోకో..



మోత్కూరు, ఫిబ్రవరి 26 ( వార్తా వేదిక సూర్య );

మండలంలోని పాలడుగు గ్రామంలో ఇటీవల భూ తగాదాలలో వదిన గొంతు కోసిన మరిది బొంత అశోక్ తో పాటు ఆయనకు సహకరించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు, బాధితురాలి బంధువులు డిమాండ్ చేస్తూ గురువారం పాలడుగు గ్రామంలో తొర్రూరుబిబి వలిగొండ ప్రధాన రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని బొంత వెంకటలక్ష్మి, అలియాస్ వెంకటమ్మ కు ఆమె మరిది అశోక్ కు గత కొంతకాలం నుంచి భూతగాదా పంచాయతీ నడుస్తుందని, ఈ క్రమంలోనే తనకు ఇంకా 3 ఎకరాలు భూమి వస్తుందని మరిది అశోక్ దారి కాచి వెంకటలక్ష్మి గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వెంకటలక్ష్మి పరిస్థితి విషమంగా ఉందని, నిందితుడిని, అతనికి సహకరిస్తున్న వ్యక్తులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించే దాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమం నడుస్తున్న క్రమంలోనే పోలీసులు , గ్రామస్తులకు వాగ్వివాదం జరగగా పోలీసులు లంచం తీసుకొని దోషుల వైపు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిందితుడిని, అతని సహకరించిన వ్యక్తులను త్వరలో పట్టుకుంటామని పోలీసులు, సర్పంచ్ భగవంత్ ఇచ్చిన హామీతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వెంకటలక్ష్మి బంధువులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న టిపిసిసి దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి 65 డివిజన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒ టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.నూతన పాలక మండలి సభ్యులు స్వామివారి సేవలో తరిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.పాలక మండలి సభ్యులు ఆదిళ్ల సుజాత జంగయ్య (చైర్మన్), ఆదిళ్ల నరేందర్, పాలపు రాములు, వరికుప్పల శివకృష్ణ, పాత్లావత్ శాంతి లింబియా ఈ కార్యక్రమంలో అధికారులు ఈఓ – ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, నవీన్ గౌడ్, నందీ ఈశ్వర్, లక్ష్మీనారాయణ, రవి నాయక్ ప్రసాద్ నాయక్, సోమిని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మహేశ్వరం నియోజకవర్గనికీ జిహెచ్ఎంసి డివిజన్లకు ప్రత్యేక ప్యాకేజీ

**హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క**

**కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం విలీన మున్సిపాలిటీల సమస్యలను డిప్యూటీ సీఎంకు వివరించిన లక్ష్మారెడ్డి, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు, భూ సమస్యలను భట్టి కి వివరించిన కె.ఎల్.ఆర్ జి హెచ్ ఎం సి లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కి హామీ ఇచ్చారు, కె.ఎల్.ఆర్ నివాసానికి నర్సింగ్ వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టి కి విలీన పురపాలకల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకంగా వివరించారు, ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు, డ్రైనేజీ, నాలాలు, రోడ్లు, విద్యుత్, వాటర్, భూ సమస్యలను డివిజన్ల వారీగా ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,హైదరాబాద్ లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చేలా విక్రమార్కని



లక్ష్మారెడ్డిఒప్పించారు,ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున స్పెషల్ ఫండ్స్, కోట్ల రూపాయల నిధులు, ఆరు గ్యారెంటీల అమలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇంటింటికి ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంఆర్ఎఫ్, రూ.500 గ్యాస్ సిలిండర్ సహా అన్నదాతలకు అనేక సంక్షేమ పథకాలు ప్రజాపాలనలో అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు,గత బీఆర్ఎస్ పాలనలో ధరణితో సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# వీధి కుక్కల దాడిలో 13 గొర్రెలు మృతి

ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామ పంచాయతీ పరిధిలోని రేగులకుంటలో వీధి కుక్కలు దాడి చేయడంతో 13 గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు కొమిరే వెంకన్నకు చెందిన గొర్రెలపై మందగా వచ్చిన కుక్కలు విచక్షణారహితంగా దాడి చేశాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1 లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.








# భువనగిరిని కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- కావలసినన్ని నిధులు తీసుకురావడానికి మేము ఉన్నాం
- మునిసిపల్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

(యాదాద్రి భువనగిరి బ్యూరో ) ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి చేయడానికి కావలసిన నిధులను తీసుకువస్తామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్ ల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గురువారం కౌన్సిల్ హాల్ లో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ప్రధాన చౌరస్తాలాన్ని సర్కిల్స్ గా అభివృద్ధి చేస్తామని, ఫుట్ పాత్ టైల్స్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, జగదేవ్పూర్ రోడ్డు విస్తరణ కార్యక్రమం పూర్తయిందని, హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు గల రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వివరించారు. కౌన్సిలర్లు అందరూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దంకా మ్రోగించి గత 50 ఏళ్ల మున్సిపల్ చరిత్రను తిరగ రాసిందని కుంభం పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చినందుకు పాలకవర్గం జాగ్రత్తగా అందర్నీ కలుపుకొని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని సూచించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పట్టణ మున్సిపాలిటీకి ఎన్నో రకాల నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేయాలని పాలకవర్గాన్ని సూచించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున ఎమ్మెల్యే, తాను సీఎంతో మాట్లాడి భువనగిరి పట్టణానికి కావాల్సిన నిధులను తీసుకురాగలుగుతామని తెలిపారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బోనగిరి ప్రాంతంలో జరుగుతున్నాయని ఎంఎంటి పనులు వేగవంతంగా జరుగుతున్న నేపథ్యంలో భువనగిరికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఎన్నికలు అయిపోయాయి ఇక కలిసికట్టుగా కౌన్సిలర్లు అభివృద్ధిపై దృష్టి పెట్టి పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎంపీ సూచించారు. చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిల సహకారంతో కౌన్సిల్ మద్దతుతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన చైర్మన్ ను ఎంపీ, ఎమ్మెల్యే చైర్మన్ సీట్లో ఆసీనులు చేయగా తొలి సంతకం మున్సిపల్ రికార్డు లో సంతకం చేశారు. అనంతరం మున్సిపల్ తరఫున చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి లను ఘనంగా సత్కరించి మెమొంటోలను బహుకరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో చైర్మన్, చైర్మన్, కౌన్సిలర్లను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి శాలువలు కప్పి మెమొంటోలను బహుకరించారు. వివిధ కుల సంఘాలు, రోటరీ, రెడ్ క్రాస్, ఇన్నర్ వీల్, మహిళా హక్కుల సంఘాలు, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్లను వైస్ చైర్మన్ మంజులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మెమొలన అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఊట్కూరు దామోదర్ గౌడ్,




దొనకొండ వనిత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతన ప్రమోద్ కుమార్, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సంఘు అధ్యక్షులు లాల్ కోట వెంకట చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి రాములు, సోమయ్య, హోటల్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు, పసునూరి నాగభూషణం, మహాలక్ష్మి ధర్మశాల చైర్మన్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన దృష్టి లేకపోతే జీవితంలో పనులు కష్టతరం

చౌటుప్పల్, న్యూస్:




మానవ శరీరంలో అత్యంత సున్నితమైన, విలువైన అవయవాలలో నేత్రం ఒకటి. స్పష్ట మైన దృష్టి లేకపోతే జీవితంలోని అనేక పనులు కష్టతరంగా మారుతాయని లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా చౌటుప్పల్ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథం అన్నారు. పురపాలిక కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల లయన్స్ క్లబ్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో, ట్రాఫిక్ పోలీస్ సహకారంతో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, మధుమేహ, రక్తపోటు పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంను ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కంటి నిపుణులు గుంటోజు సంధ్యారాణి పర్యవేక్షణలో పరీక్షలు జరిపారు. పుర ప్రజలకు మధుమేహ రక్త పోటు పరీక్షలు జరిపి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. పోషక విలువలతో కూడినఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ప్రతినిత్యం ఆరోగ్యం పైనదృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి అతహర్ పాష, సభ్యులు కాసుల వెంకటేశం, కటికం ప్రశాంత్, కొసనం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్వో వీరా భాయి



చౌటుప్పల్, న్యూస్:

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మావయ్య మోగుదాల స్వామి గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో చౌటుప్పల్ ఎమ్మార్వో వీరా భాయి చైర్మన్ కుటుంబాన్ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో ఆర్ ఐ సుధాకర్, రామిరెడ్డి, సర్వేయర్ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, బొంగు రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## జాగ్రత్త మహిళా..!



గుంట నక్కలు ముసుగేసుకుని మన
చుట్టు తిరుగుతు మాయ మాటలు
చెప్పి నిన్ను మాయం చేస్తారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

బడికి వెళ్లే ఆడ పిల్లపై నీ వెయ్యి
కన్నులు వేసి ఉంచు మహిళా..!
రెప్పపాటు ఆదమరచినావో
డేగ లాగా తన్నుకొని పోతారు జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

పొలం పనుల కోసం పొయ్యేటప్పుడు
బుద్దాన్ని వెంట తీసుకునిపో...
మరచి పోయినావో కామాంధుల
కాటుకు బలై పోతుంది జాగ్రత్త
మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటిచుక్కలు ఎవరికి తెలుసు...!

కూలి నాలికి పొయ్యేటప్పుడు చీడ
పురుగుల బారిన పడకుండా
నిండు వస్త్రధారణతో వెళ్లు...
మరచి పోయినావో చుట్టు ముట్టి
చిత్రవధ చేస్తారు జాగ్రత్త మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

అంతా నావాళ్ళే అని గుడ్డిగా నమ్మకు
మహిళా..!
నీ వెనక గోతులు తీసేది నీ వాళ్ళే అని
తెలుసుకో మహిళా..!
మహిళ చిరునవ్వుల చాటున
కన్నీటి చుక్కలు ఎవరికి తెలుసు...!

సమాజంలో ఉన్న కొంత మంది
గురించి మాత్రమే వారు మంచిగా
మారుతారు అని ఆశిస్తు...
తరలిపో తరలిపో.. చీకటి నుంచి వెలుగుకు తరలిపో.. కుందేలువి కావు.. పులిలా మారిపో.. వెంటాడే ఒడిదుడుకుల మృగాలతో యుద్ధానికి తరలిపో..." ఓ మహిళా మీకివే మా వందనాలు. కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'కి వందనాలు

-శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218.







ఘనంగా కేటీఆర్‌కు చౌటుప్పల్ స్వాగతం పలికిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దృశ్యాలు.

-చౌటుప్పల్, ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య

## నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఓయులో డాక్టరేట్ అందుకున్న తీగల శివకుమార్ పలువురు అభినందనలు

మోత్కూరు, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య);

మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామంలో ఓ నిరుపేద మాదిగ సామాజిక వర్గానికి చెందిన తీగల యాదగిరి ఎల్లమ్మ దంపతులకు మూడో సంతానమైన తీగల శివకుమార్ తన చిన్నతనం నుండే తల్లిదండ్రుల పడుతున్న కష్టాలను కన్నీటిని దిగమించుతూ తల్లిదండ్రులకు కష్టం లేని పరిస్థితులు తీసుకురావాలని ఒక ప్రణాళిక లక్ష్యంతో ముందుకు సాగుతున్న శివకుమార్ పేదరికాన్ని అధికమించి 1నుంచి 5వ తరగతి వరకు ప్రాథమికోన్నత విద్యాభ్యాసాన్ని స్వగ్రామంలో చదివిన శివ కుమార్ 6నుంచి 10, వరకు ఉప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. ఆ తదుపరి ఇంటర్మీడియట్ రాజాపేట గురుకుల పాఠశాలలో పూర్తిచేసి, పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రవేశం పొందారు. ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఓ చక్కటి ప్రణాళికతో ప్రతి తరగతిలో చక్కటి ప్రథమ శ్రేణిలో ప్రతిభ కనబరుస్తూ ఉస్మానియాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సైన్స్ కళాశాలలో జియాలజీ డిపార్ట్మెంట్ లో జియాలజీ అండ్ జియో కెమిస్ట్రీ ఆఫ్ పొదిలి గ్రానైట్ ప్రకాశం డిస్ట్రిక్ట్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై గురువారం ప్రొఫెసర్ (ఏ ఎం డి ) జి నాగేంద్రబాబు , ప్రభాకర్ గారి పర్యవేక్షణలో పరిశోధనలు నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పొందారు. మారుమూల గ్రామమైన సదర్శాపురం నుంచి అంచలంచేలుగా ఉన్నత విద్యకు చదివి డాక్టరేట్ పొందిన తీగల



శివకుమార్ ను పలువురు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు అభినందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఒడి దొడుగులు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకున్నానని, ఆ తదుపరి ప్రభుత్వ గ్రూప్ 1 ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. తనని ఇంతటి స్థాయికి తీసుకువచ్చిన నా తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. సదర్శాపురం గ్రామానికి చెందిన శివకుమార్ డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల ఆ గ్రామ యువకులు తీగల పరశు రాములు, మహేష్, విజయ్, భూపాల్, సురేష్, తీగల శ్యామ్ రాజు, సింహం, నరేష్ నాని, చింటూ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.


## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

నార్కట్ పల్లి ఫిబ్రవరి 26
వార్తా వేదిక సూర్య :



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన జనసేన నకిరేకల్ ఇంచార్జి చెరుకు రామలింగంజనసేన పార్టీ సభ్యత కార్యక్రమాన్ని నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కట్ పల్లి కేంద్రంలో క్రియాశీల సభ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన నకిరేకల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చెరుకు రామలింగం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈసారి సభ్యత్వ విధానంలో పలు మార్పులు చేపట్టారు అని అన్నారు. సభ్యత్వ రుసుము రూ. 400/-గా నిర్ణయించడం జరిగిందని అన్నారు. జన సైనికుల కోసం పార్టీ అందుబాటులో ఉంటుందని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పిస్తుందని అన్నారు. జనసేన పార్టీ ఆంధ్ర పార్టీ కాదు జాతీయ ప్రజల గురించి పనిచేసే సమగ్రత విధానం కలిగిన పార్టీ అని అన్నారు కొందరు నాయకులు జనసేన పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆంధ్ర పార్టీ అని ముద్ర వేస్తున్నారు. ముమ్మాటికి ఆంధ్ర పార్టీ కాదు సనాతన ధర్మరక్షణతో పాటు జాతీయ భావాలను పెంపొందించే పార్టీ అని అన్నారు పవన్ కళ్యాణ్ కి దేశం మొత్తంలో ఫాలోవర్స్ ఉన్నారని పవన్ కళ్యాణ్ గారు ఢిల్లీ ముంబైలో అనేక ప్రచారంలో పాల్గొని అక్కడ మిత్రపక్షమైన బిజెపిని గెలిపించాలని గుర్తు చేశారు మన నకిరేకల్ నియోజకవర్గంలో కూడా రాబోయే ఎన్నికల్లో పక్క జనసేన జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. యువకులు కార్మికులు కర్షకులు తమ పార్టీ పట్ల ఆకర్షలు అవుతున్నారని తెలియజేశారు . నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కనీసం 100 సభ్యత్వాలు చేస్తామని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు మరిది శివకృష్ణ. యూత్ అధ్యక్షులు హరీష్ అశోకులు పాల్గొన్నారు.

## యన్. పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా కార్యక్రమాలు




చిట్యాల ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య :

యన్. పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా కార్యక్రమాలు ప్రారంభించిన ఫౌండేషన్ సెక్రెటరీ తన్నీరు నిర్మల దేవి యన్. పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాలకు కుర్చీలను విరాళంగా అందజేయడం జరిగింది. అలాగే పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు రూ. 5,116 నగదు బహుమతిని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి అధ్యక్షత వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాత రాజుఆగయ్య. యన్. పి ఫౌండేషన్ సెక్రటరీ శ్రీమతి తన్నీరు నిర్మలాదేవి చైర్మన్ శ్రీ తన్నీరు రామ్ ప్రభు. నర్సింగ్ రాజు, గరిషే చిట్టిబాబు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్ బెయిల్ కేసు సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించడం లేదు

మంచిర్యాల, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

మంచిర్యాల జిల్లా కోర్టులో బాల్క సుమన్‌పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులపై మా వాదనలు గట్టిగా వినిపించాం. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కావాలని బెయిల్ రాకుండా చేస్తున్నారని బాల్క సుమన్ తరపు న్యాయవాది లలిత రెడ్డి ఆరోపించారు. బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినాలన్న పట్టించుకోవడం లేదు. కస్టడీ పిటిషన్ పెండింగ్‌లో ఉంది కాబట్టి బెయిల్ పిటిషన్ డిస్మస్ చేయమని అంటున్నారు. బాల్క సుమన్ అక్రమ అరెస్టులో పోలీసులు సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించలేదు. క్యాతనపల్లి ఘటనలో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.

## కెఎల్ఆర్ సహకారంతో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన

### బాచుపల్లి సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి

మహేశ్వరం ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారముతో బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగందర్ రెడ్డి ఆధ్వర్యంలో కత్తుల నర్సిమ్మ కి సీఎం రిలీఫ్ పండ్ చెక్ ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా, నా దృష్టికి తీసుకువస్తే నేను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని , ముఖ్యంగా ఆరోగ్య విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించదని, గ్రామంలో ఎ లాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చని సర్పంచ్ సబిత యుగంధర్ రెడ్డి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్స్ సిచ్ కృష్ణ, ఏ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వై రాఘవేందర్, ఎం శ్రీశీలం,



కె వెంటేష్, ఇ శెంకరయ్య, ఏ నవీన్ గౌడ్, పి మహేందర్, కె రాజశేఖర్, ఏ నగేష్, గౌడ్ పి భాస్కర్, ఏ లక్ష్మణ్, కె శ్రీశీలం, గ్రామ పెద్దలు పి నారాయణ, ఏ రామచంద్రయ్య, డి లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొనరు.

# పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతాంగానికి సాగునిరందించాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**



చౌటుప్పల్ ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య

లిఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న చర్లగూడెం రిజర్వాయర్ను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునిరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు, గురువారం చౌటుప్పల్ లో ఓ శుభాకార్యానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి హాజరైన సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన డిండి ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన చర్లగూడెం రిజర్వాయర్ పూర్తయితే వేలాది ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయని, రాచకొండ లో ఎత్తిపోతల ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల, రైతులకు అనేక గ్రామాలకు సాగునీరు అందించవచ్చని,భూగర్భ జలాలు పెరిగి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.ఫ్లోరిన్ పిడిత ప్రాంతాలైన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గలకు సాగు, త్రాగు నీటిని కలగ మార్చవద్దని,ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వాలు ఏదో నామమాత్రపు నిధులు కేటాయిస్తున్నారని,అలా కాకుండా వచ్చే బడ్జెట్ లో ప్రాజెక్టు పూర్తయ్యేందుకు సరిపడా నిధులని మంజూరు చేయాలని అన్నారు. వీశ్రీష నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా మంత్రులు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రాజెక్టు ల సాధన కోసం గతశీలో ఏజూఅ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగిందని, మళ్ళీ ప్రజా పోరాటాలకు కూడా వెనకాడబోమని ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరందించే వరకు విడతల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,్ంజూఅఎ రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, ఏజూఅ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,పగిల్ల మోహన్ రెడ్డి, ఉదుత రామలింగం, పొట్ట శంకరయ్య, రొండి నర్సింహా, టంగుటూరి రాములు, నర్సింహా, భాస్కర్, దాసరి మనోహర్, బోయ మంకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి దందా నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, పదివేలు జరిమానా

జగిత్యాల, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

గంజాయి సాగు, సరఫరా మరియు అమ్మకానికి పాల్పడిన నిందితుడు మెస్రాం నాగనాథ్ (41), , కేస్లాపూర్ గ్రామం, ఇంద్రవెల్లి మండలం, ఆదిలాబాద్ జిల్లా నివాసి పై నమోదు చేసిన కేసులో గౌరవ న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. నిందితుడు తనకు ఉన్న వ్యవసాయ భూమిలో సోయా, ప్రత్తి పంటలు వేస్తూ జీవనం సాగించేవాడు. అదనపు డబ్బు సంపాదన కోసం పంటల మధ్య గంజాయి మొక్కలను రహస్యంగా సాగు చేసినట్లు విచారణలో వెల్లడైంది. గంజాయి మొక్కలను పెంచి, వాటి ఆకులు మరియు కొమ్మలను కోసి ఎండబెట్టి గంజాయిగా తయారు చేసి స్వయంగా వినియోగించడంతో పాటు గంజాయి అలవాటు ఉన్న యువతకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తన వద్ద ఉన్న ఎండు గంజాయిని ఒక సంచిలో పెట్టుకొని రాయికల్ పట్టణానికి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో రాయికల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జ్షీట్ను గౌరవ న్యాయస్థానంలో దాఖలు చేశారు.ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం నేడు గౌరవ 1వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఎస్. నారాయణ నిందితుడిని దోషిగా నిర్ధారించి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రూ.10,000 జరిమానా విధించారు.

# అవుట్డోర్ మీడియా రంగాన్ని రక్షించేందుకు ఆందోళన కార్యక్రమాలు

**అవుట్డోర్ మీడియా జేఏసీ కార్య వర్గ సమావేశం తీర్మానం**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

అవుట్డోర్ మీడియా (టోమో) జేఏసీ సభ్యులు విజయపురి వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో సమావేశమై, నూతన అవుట్డోర్ ప్రకటనల విధానం మరియు గౌరవ న్యాయస్థానం ఆదేశాల అమలుపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గౌరవ న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నూతన విధానం రూపకల్పనపై చర్చించేందుకు సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ గారు మార్చి 4వ తేదీ లోపు అసోసియేషన్తో సమావేశం ఏర్పాటు చేయనట్లయితే, టోమో జేఏసీ ఆందోళన కార్యక్రమాలకు దిగవలసి వస్తుందని తెలిపారు. తీర్మానించిన కార్యక్రమాలు..ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయం ముట్ట దించాలని, ఆరు ప్రధాన హైవే ప్రవేశ ద్వారాల వద్ద ధర్నాలు మరియు రాస్తా రోకోలు,గౌరవ ముఖ్యమంత్రిగారి నివాసం ముట్టడి,టోమో జేఏసీ సభ్యులు దశాబ్దాలుగా చట్టబద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రభుత్వానికి పన్నులు, లైసెన్స్ ఫీజుల రూపంలో ఆదాయం సమకూర్చుతున్నామని తెలిపారు. గౌరవ న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ చర్చలు నిర్వహించడంలో ఆలస్యం జరుగుతుండటంపై సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.అవుట్డోర్ మీడియా రంగాన్ని రక్షించేందుకు మరియు సమగ్ర, పారదర్శక విధానం తీసుకురావడానికే ఈ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.మార్చి 4వ తేదీకి ముందు తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి సమస్యను సఖ్యంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని మరోసారి విజ్ఞప్తి చేశారు.


# ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**సచివాలయంలో ఎస్ రామకృష్ణారావుకు**

**బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

గత ఐదు సంవత్సరాలుగా రావలసిన ఏడువేల కోట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని సచివాలయంలో ఎస్ రామకృష్ణారావును బీసీ జేఏసీ నేతల కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం మీడియాతో బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఫీజుల రియంబర్స్ మెంట్ సమస్య ప్రైవేటు కళాశాల యజమాన్యాలు, ప్రభుత్వ మధ్యాన ఉన్న సమస్య కాదు 22 లక్షల పేద విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యగా ప్రభుత్వం చూడాలి ఫీజుల నిధుల విడుదల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పుని ఈ ప్రభుత్వం చేస్తుంది ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నరు 5 వేల కోట్లతో గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే బదులు, పేద విద్యార్థుల ఫీజుల కోసం ఆ నిధులను కేటాయించాలి ఫీజుల బకాయిలు విడుదల చేయాలని త్వరలోనే రాష్ట్ర గవర్నర్ ను, సీఎం ను కలుస్తాంమార్చ్ 16 అసెంబ్లీ సమావేశాలు జరిగే లోపు ఫీజుల బకాయిలు విడుదల చేయకపోతే వేలాది మంది విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడిస్తాం విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణలో విద్యార్థుల చదువుల కోసం నిధులు లేవనడం సిగ్గుచేటన్నారు.








# అంగరంగ వైభవంగా స్వామివారి దివ్య విమాన రథోత్సవం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 26/ వార్త వేదిక సూర్య :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గురువారం ఉదయం శ్రీ మహావిష్ణువు అలంకారంలో స్వర్ణ గరుడ వాహనంపై స్వామివారు ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగుతో భక్తులకు దర్శనమిచ్చారు.

అనంతరం తూర్పు రాజగోపురం ఎదుట స్వామి వారిని అధిష్టింపజేసి ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచా ర్యులు కాందూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో మహావిష్ణువు అలంకారం సేవ విశిష్టతను భక్తులకు తెలిపారు. సాయం త్రం నిత్య ఆరాధన అనంతరం దివ్య విమాన రథోత్సవాన్ని ఆలయ ప్రధా న అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యుల ఆధ్వర్యం లో వైభవంగా నిర్వహించారు.

దివ్య విమాన రథంలో కళ్యాణ మూర్తులను అధిష్టింప చేసి హోమం,పూజలను నిర్వహించారు. అనంతరం విమాన రథాన్ని ఆలయ తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశా రు. స్వామివారి రథాన్ని చూడడానికి భక్తులు,స్థానికులు భారీ సంఖ్యలో తరలి రావడంతో కొండపైన ఆలయం భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ నరసింహ మూర్తి, ఈవో ఐఏఎస్ భవాని శంకర్, డిఇఓ భాస్కర్ శర్మ, ఏఈఓ గజవెల్లి రఘు, సివిల్ ఈ ఈ దయాకర్ రెడ్డి, సూ పరిండెంట్ నటరాజ్, శ్రీనాథ్ చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్పీఎఫ్ సిబ్బంది రమేష్, కురు మూర్తి నాగరాజు, సూరి నాయక్, సీసీ నగేష్ రాజేందర్, సరోజ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మెరుగైన సమాజ నిర్మాణానికి స్వచ్ఛంద సంస్థల మధ్య ఒప్పందం

**విద్యాసంస్థలతో స్ఫూర్తి అరగనైజెన్ అవగాహన ఒప్పందం**

**స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ యాదయ్య**

మహేశ్వరం ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల మధ్య అవగాహన ఒప్పందం మెరుగైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అప్పారావు నాయుడు అన్నారు. ఘట్కేసర్ సర్కిల్ ఘట్కేసర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ల మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు, ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య లు ఒప్పంద పత్రాల పై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి ఒప్పందాలు సామాజిక శ్రేయస్సుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య,మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విజ్ఞాన్ కళాశాలతో కలసి పనిచేసే అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ కు, ఎన్ ఎస్ ఎస్ విభాగం, సహకరించిన ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అవగాహన ఒప్పందం ద్వారా ఏకకాలంలో సామాజిక శ్రేయస్సుతో పాటు చదువు, సేవ, నైపుణ్యాభివృద్ధి సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ బి.ఫిజిక్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ వి. శ్రీజ, అకాడమిక్ అడిట్ సెల్ ఇన్ చార్జ్ ఎం. పరిమళ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. శ్రీలత, ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, క్రియాశీలక సభ్యులు కంది ప్రేమ్ కుమార్, మేకల సురేష్, తాల్క రాములు, లంబ రాజు, రాజు, నాగరాజు, పరుశురాం, నాగరాజు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2026 పోస్టర్ రిలీజ్ చేసిన సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్

కరీంనగర్, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

వికసిద్భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు గాను పోస్టర్ ను సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ రిలీజ్ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ పై తమ అభిప్రాయాల ను ఆలోచనలను రాజ్యాంగబద్ధంగా ఏర్పడే పరిస్థితులను సవివరంగా వ్యక్తపరచాలని విద్యార్థులను ఉద్దేశించి కోరారు. వికసిద్భారత్ 2026 జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలను 18 నుండి 25 సంవత్స రాల వయసు గల యువతి యువకులకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ, అనే విషయంపై మూడు నిమిషాల పాటు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో మాట్లాడడానికి అవకాశం కల్పించారు. ఈ జిల్లాస్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 28 ఫిబ్రవరి 2026 న ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు ముందుగా మై భారత్ పోర్టల్ లో విక సిద్ భారత్ ఈవెంట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. టిజిసి జిటిఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గత సంవత్సరం మాదిరిగానే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా వ్యక్తపరచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ. జిల్లా స్థాయిలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కరీంనగర్ జిల్లా పేరు ప్రఖ్యాతులను జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లేలా తమ ప్రతిభను ప్రదర్శించాలి అన్నారు. విద్యార్థులంతా నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్స్ పి.నితిన్ పాఠక్, టి.రాజయ్య, మరియు వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రకాష్, డాక్టర్ కే అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్ రాజేష్ తదితర అధ్యాపకులు ఎన్ఎస్ ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అధికారులు**

జగిత్యాల, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినటట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని అన్నారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఖాళీగా ఉన్న 40వేల ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి

**నిరుద్యోగులతో విద్యాశాఖ**

**కార్యాలయం ముట్టడి.. భారీ ధర్నా**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య

వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా యున్న 40 వేల టీచర్ల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారి చేయాలనీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. నేడు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో లక్డికపుల్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ర్యాగ అరుణ్ కుమార్ మరియు నీల వెంకటేష్, అనంతయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని కోరారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 12 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మథ్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులుకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడి పోతున్నారు. దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో నీట్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారు. ఈ ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మార్పు గాని, చైతన్యంగానీ రావాలంటే ఉపాధ్యాయుల వలన సాధ్యమవుతుందని, మీరందరూ కూడా ప్రతి గ్రామంలో పాఠశాల ఉంటుంది బీసీల చైతన్యము తెచ్చి రాబోయే రోజుల్లో రాజ్యాధికారం లో భాగస్వాములు అయ్యేవిధంగా ఈ సమాజాన్ని చైతన్యం చేయాలని, యువతను కూడా సరైన దిశలో పయనించేటట్టు చేసే బాధ్యత మీ అందరి దన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో నిరుద్యోగ జాక్ చైర్మన్ నీలం వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, అంజి గౌడ్, శివ కుమార్ యాదవ్, అష్మా, సురేష్, కుమార్ ఇంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ గోస - బీజేపీ భరోసా : రాజేంద్రనగర్ బాధితులకు బీజేపీ అండ

● రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎన్.రామచందర్ రావు





మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 26 ( వార్త వేదిక సూర్య) :
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పేరుతో సామాన్యులను రోడ్డున పడేయడం అన్యాయమని, బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని పార్టీ ముఖ్య నాయకులు స్పష్టం చేశారు. “మూసీ గోస- బీజేపీ భరోసా” కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్స్, బండ్లగూడ జాగీర్ లోని విఘ్నేశ్వర కాలనీ, కేకే కాలనీ బాధితులను నాయకులు పరామర్శించారు. ఈ పరామర్శ యాత్రలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు. నిబంధనల పేరుతో సామాన్యుల ఇళ్లను కూల్చడం అరాచకమని మండిపడ్డారు. ముందస్తు నోటీసులు లేకుండానే బఫర్ జోన్‌ను 12 మీటర్ల నుండి 50 మీటర్లకు పెంచి, చట్టబద్ధంగా అనుమతులు ఉన్న ఇళ్లను అక్రమ కట్టడాలుగా చిత్రించడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న 450 కుటుంబాలలో ఎక్కువ మం దేశ సేవ చేసిన మాజీ సైనికులు, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారని, వారి జీవితకాల సంపాదనను ప్రభుత్వం బుల్డోజర్ల పాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు బీజేపీ చట్టపరంగా, రాజకీయంగా పూర్తి అండగా ఉంటుంది. ప్రభుత్వం ఈ అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆపే ప్రసక్తి లేదని నేతలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య) :
విద్య , వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో పౌరులు తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ వ్యవస్థలకు సహకరించాలని, తిప్పర్తి మండలం తిప్పలమ్మగూడెం గ్రామస్థుడు ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తమ కుమారుడు సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల అవసరార్థం ప్రథమ చికిత్స కిట్ అందజేశారు. అదే విధంగా, పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ, అక్షరాస్యత పెంచడానికి,గ్రామ అభివృద్ధికి ఇటువంటి చర్యలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు అశోక్ రెడ్డి, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.



## సామాన్యుల ఇళ్లను సిఎంకి విద్యా విధానంపై సమగ్ర నివేదికను అందించిన కమిషన్ ఛైర్మన్ ఆకుసూరి మురళి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య) :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను గురువారం తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకుసూరి మురళి పలువురు కమిషిన సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం విద్యా విధానం పై సమగ్ర నివేదికను సిఎం రేవంత్ రెడ్డి కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తుల్జా భవాని గుడి నిర్మాణానికి తన వంతు సాయం

● కేతావత్ భిల్యా నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 26 ( వార్త వేదిక సూర్య ):
చింతపల్లి మండల పరిధిలోని కొర్రమాన్ సింగ్ తండాలో నిర్మించతలపెట్టిన శ్రీ తల్జా భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సాయం అంచి భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ సన్మానించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి



వలిగొండ : ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య):
భువనగిరి మున్సిపల్ నూతన చైర్మన్ గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన తంగేళ్లపల్లి వాణి రవికుమార్ ను బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపై నడిపి పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో క్రియాశీలక పాత్ర వహించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంధ విద్యార్థులకై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ ప్రారంభం

నల్లగొండ, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య):
నల్లగొండ జిల్లాలో ప్రప్రథమంగా అంధ విద్యార్థులకై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ సదుపాయాలను నల్లగొండ జిల్లా గ్రంథాలయంలో ప్రారంభించడం గర్వకారణమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఏ ఆఫీజ్ ఖాన్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బ్లైండ్ (దృష్టి లోపం ఉన్న) పాఠకులు, విద్యార్థులకై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ ను ఆయన ప్రారంభించారు. విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని, ఇందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్లైండ్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన సదుపాయాలు, బ్రెయిలి పుస్తకాలు, ఆడియో బుక్స్, ఈ-బుక్స్, స్క్రీన్ రీడర్ సాఫ్ట్‌వేర్‌తో కూడిన కంప్యూటర్లు, ప్రత్యేకంగా చదువుకునే విభాగం, సహాయక సాంకేతిక పరికరాలు ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం 2026-27 సంవత్సరానికి సంబంధించిన జిల్లా గ్రంథాలయ సంస్థ వార్షిక బడ్జెట్ సమావేశం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. వార్షిక బడ్జెట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది. ఈ బడ్జెట్ ద్వారా గ్రంథాలయాల అభివృద్ధి, పుస్తకాల కొనుగోలు, భవనాల మరమ్మతులు, డిజిటల్ లైబ్రరీ విస్తరణ, భద్రతా చర్యలు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో అవసరమైన చోట పబ్లిక్ రీడింగ్ సెంటర్లు ప్రారంభిస్తామన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గ్రంథాలయ సెస్ ను సకాలంలో చెల్లించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయాన్ని సమగ్ర జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌లో విజయ డంకా మ్రోగించిన నంద్యాల

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య ):
ఈనెల16 నుండి 21 వరకు జరిగిన 4వ తెలంగాణ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 2026లో డాక్టర్ నర్సింహ రెడ్డి నంద్యాల మూడు పతకాలు సాదించి విజయ డంకా మ్రోగించారు. డబుల్స్‌లో రజత పతకం. సింగిల్స్‌లో కాంస్య పతకం. టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకం. సాదించారు. మార్చిలో ఢిల్లీలో 24-02-2026 నుండి 29-03-2026 వరకు జరగనున్న ఆల్ ఇండియా నేషనల్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు కూడా అతను ఎంపికయ్యాడు.

## చలో వరంగల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

● పల్లా దేవేందర్ రెడ్డిఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి




నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య ):
ఈనెల 28వ తేదీన వరంగల్ లో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోనీ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు పర్మినెంట్ కు నోచూకోలేదని నేటికీ శ్రమదోపిడికి గురవుతున్నారని కావున ఆసుపత్రి కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకున్నా అరకొర వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రభుత్వ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు.. సమాన పనికి సమాన వేతనం అంచాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి దశాబ్దాలు గడుస్తున్న కోర్టు తీర్పులను కూడ అమలు చేయకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యరంగంలో ఏజెన్సీల విధానం ద్వారా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు అంస్తున్నారని దీనిద్వారా ఏజెన్సీల కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారే తప్ప ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వారి సంక్షేమం ప్రభుత్వ ఖజానా గణాంకాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో కాంట్రాక్టు కార్మికుల బతుకులు ఆగం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీల విధానం రద్దుచేసి తక్షణమే కార్పొరేషన్ ద్వారా నేరుగా కార్మికులకు జీతభత్యాల అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే హాస్పిటల్ కార్మికులకు వచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవటం లేదని టెండర్ల కాలపరిమితి ముగిసిన నేటికీ పాత టెండర్లను కొనసాగిస్తూ తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కొత్త టెండర్లు పిలిచి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధనకై ఈ నెల 28న వరంగల్ జిల్లా కేంద్రంలో వేలాదిమందితో భారీ ప్రదర్శన కార్మిక సభను ఏర్పాటు చేస్తున్నామని కనుక వరంగల్ సభకు మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బం పెద్ద ఎత్తున తరలి రావాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఏం. యాదగిరి, పి. ఎల్లమ్మ, పద్మ, అన్నపు లింగస్వామి, మధు, లక్ష్మణ్ ,భాగ్యమ్మ ,అనూష,లక్ష్మీ,సబిత, అలివేలు, సంపూర్ణ, కవిత, కల్పన, యాదమ్మ, ఏ. శ్రీదేవి, మమత, నవీన్, ప్రసాద్, మహేష్, మంజుల సైదమ్మ శివ , విజయ్, టి పద్మ , అండాలు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య ) :
అనంతగిరి మండల కేంద్రంలో గ్రేస్ గాస్పల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సీనియర్ పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు (48 ) ఇటీవల కాలంలో ద్వారాకుంట గ్రామ సమీపంలో రోడ్డు యాక్సిడెంట్ లో ప్రమాదవశత్తు మరణించడం బాధాకరం అనీ, సూర్యాపేట జిల్లాలో మంచి సేవకులను కోల్పోవడం బాధాకరం అనీ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. వారికి భార్య ఉప్పెల్లి కాంతమ్మ (42),పెద్ద కుమార్తె జ్యోష్ణ మణి (22),ఉప్పెల్లి అలేఖ్య (18) కుమారుడు ఉప్పెల్లి నవజీవన్ (16) పాస్టర్ సత్యం బాబు తండ్రి ఉప్పెల్లి యోసేపు తల్లి ఉప్పెల్లి మాణిక్యమ్మ వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి, బేతెస్థ ఫౌండేషన్ తరుపున మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ ప్రభాకర్ క్వింటా బియ్యం ఇచ్చి చేయూత అంచారు. అనంతరం పాస్టర్ మాదుగుల సుందర్ రావు మాట్లాడుతూ.. బేతెస్థ ఫౌండేషన్ ను అభినంచారు. పాస్టర్ సత్యం బాబు కి అనంతగిరి, కోదాడ, చీమ్మిర్యాల, పాలరాం గ్రామాలలో పరిచర్య చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ ధరవత్ దానియేలు,కోదాడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఈ. రాజేష్,బ్రదర్ కంచపోగు రామారావు,రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్తోఫర్,పాస్టర్ జాన్ మార్క్,పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు పెట్రోల్ బంక్‌ని సద్వినియోగం చేసుకోవాలి

● బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య ) :
గ్రామీణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన గ్రీన్ పాత్ పెట్రోల్ బంక్ ను వాహనదారులు, టాక్టర్ ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఉహాసూచించారు. నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ పెట్రోల్ బంకును వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వాహనదారులు, వ్యవసాయదారులు పెట్రోల్, డీజిల్‌హకోసం పట్టణాలు వెళ్లకుండా గ్రామంలోనే పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా వ్యవసాయదారులు పెట్రోల్, డీజిల్‌హకోసం గతంలో నల్లగొండకు వెళ్లేవారని కానీ ప్రస్తుతం గ్రామంలోనే పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ పనులకు అంతరాయం కలగకుండాహఇక్కడే పెట్రోల్ కొనుగోలు చేసుకుని తమ పనులు చేసుకోవచ్చని అన్నారు. వాహనదారులకుహణ్యమైన పెట్రోల్, డీజిల్‌హఅందించి ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా 24 గంటలు పెట్రోల్ బంకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈహఅవకాశాన్ని చందనపల్లి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, చందనపల్లిహగ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మీ గోవర్ధన్, ఉప సర్పంచ్ ఉప్పుల మురళి, బంక్ ప్రొప్రైటర్ తంగెళ్ల సత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, తంగెళ్ల అనంతరెడ్డి, పెద్ది గోపాల్, సురిగి రమేష్, పాలడుగు బిక్షం. రవీందర్ రెడ్డి రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ల వెంకట్ రెడ్డి పాలడుగు బిక్షం, ఉప్పుల జానీ, లింగయ్య, గద్దల నాగయ్య, బండ చిన్న పిచ్చిరెడ్డి, తదితరులున్నారు.

## ఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ముఖేష్ కు 20వేల ఆర్థిక సహాయం

● కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం
● సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



దేవరకొండ ఫిబ్రవరి 26 (వార్త వేదిక సూర్య ):
కొండమల్లేపల్లి మండలం కొలుముంతల పహాడ్ గ్రామానికి చెంన బాక్సింగ్ క్రీడాకారుడు ముఖేష్ కు కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం 20 వేల రూపాయల ఆర్థిక సహాయం హెల్పింగ్ హాండ్స్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమా నికి కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ముఖ్యఅతిగా హాజరై అందజేశారు. ముదిగొండ ముఖేష్ బాక్సింగ్ లో కనబరుస్తున్న ప్రతిభను పొగుడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. ముఖేష్ బాక్సింగ్ లో అత్యక ప్రతిభ కనబరుస్తూ ఉత్తరప్రదేశ్ లోని వారణాశిలో జరిగే యూనివర్సిటీ లెవెల్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి భారతదేశం గర్వించదగ్గ క్రీడాకారుడిగా ఎదగాలని ప్రశంసించారు. బా క్సింగ్ కిట్,ట్రావెల్ ఖర్చులకు ఇరవైవేలు అంంచిన కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. సొసైటీ సేవలు అభినందనీయమని అన్నారు. ఉన్నత విద్యలు చదువుకోవడానికి క్రీడలలో ఎదగడానికి పరిస్థితులు అడ్డు రాకూడదన్నారు. కృషి పట్టుదల ఉంటే పేదరికాన్ని కూడా జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఏరుకొండ రాము, విప్పలపల్లి జితేందర్ యాదవ్, కూనా భానుచందర్, దండు రవి కుమార్, అలంపల్లి విజయ్, బొడ్డుపల్లి మల్లేష్, ఎండి లతీఫ్, మహేందర్, బొడ్డుపల్లి బాలకృష్ణ, పేర్వాల సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## దేవరకొండ ఖిల్లాకు పూర్వవైభవం

- ఎమ్మెల్యే బాలు నాయక్ కృషి
- వినోద్ నాయక్ పోరాటాల ఫలితం



దేవరకొండ ఫిబ్రవరి 26(వార్త వేదిక సూర్య ):
చారిత్రక వారసత్వ సంపద అయిన దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చాలని, దానికి పూర్వవైభవం తీసుకురావాలని గత ఎన్నో ఏళ్లుగా వినోద్ నాయక్ (ఓయూ ) గారు చేపట్టిన అలుపెరగని పోరాటం నేడు సఫలమైంది. దశాబ్ద కాలంగా ఆయన ఎన్నో పేపర్ ప్రకటనల ద్వారా, ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. కృతజ్ఞతలు మరియు అభినందనలుప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకొండ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గంలోని పర్యాటక, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలను గుర్తించి నిధులు కేటాయించేందుకు చొరవ చూపడం అభినందనీయం. మా ప్రధాన డిమాండ్లు₹100 కోట్ల నిధులు శిథిలావస్థకు చేరుతున్న ఖిల్లాను సంరక్షించడానికి మరియు అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కనీసం 100 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలి. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి: ఈ ప్రాంతం పర్యాటక హబ్‌గా మారడం ద్వారా వచ్చే ఆదాయంలో మరియు ఇక్కడ క్పంచే సేవలలో స్థానిక నిరుద్యోగ యువతకే ప్రథమ ప్రాధాన్యత (ఉపాధి అవకాశాలు) కల్పించా. సమగ్ర అభివృద్ధి: ఖిల్లాతో పాటు దేవరచర్ల శివాలయం, డిండి, వైజాగ్ కాలనీ వంటి ప్రాంతాలను కూడా పర్యాటక పటంలో చేర్చి అభివృద్ధి చేయాలి. వినోద్ నాయక్ గారు గతంలో చేసిన పోరాటాల ఫలితంగానే నేడు పాలకుల్లో ఈ కదలిక వచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాము. మన పూర్వీకుల సంపదను కాపాడుకుంటూ, దేవరకొండను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రక్రియలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని కోరుతున్నాము.

## పెద్ద గోని వారి వివాహ వేడుకలకు హాజరైన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సంస్థాన్



నారాయణపురం, ఫిబ్రవరి 26 (వార్తా వేదిక సూర్య ) :
నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పెద్దగోని విష్ణు గౌడ్- కీర్తిశేషులు భాగ్యమ్మ దంపతుల కుమారుడు గోపిగౌడ్ - స్ఫూర్తి దంపతుల వివాహాశీ కె.వి రమాదేవి గార్డెన్స్ పోచంపల్లిలో వారి వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, పెద్దగోని వెంకటేష్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, పందుల కార్తీక్ గౌడ్, పెద్దగోని రవి గౌడ్, బాతరాజు రాజు, ఏపూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



చౌటుప్పల్ ఫిబ్రవరి 26 వార్తా వేదిక సూర్య
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మల్లికార్జున హై స్కూల్లో గురువారం రోజున పదవ తరగతి విద్యార్థులు కు వీడ్కోలు సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి జీవితంలో మొదటి మెట్టు అని పదవ తరగతి అనంతరం విద్యార్థులు క్రమశిక్షణ జీవిత అనుభవంతో మెలగాలని అలాగే ఉన్నత చదువులు చదివి స్కూలుకు మరియు స్కూల్ లెవెల్ లో బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అలాగే మీరు జీవితంలో ఉన్నత పదవులలో స్థిరపడాలని కోరారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్కూల్ డైరెక్టర్ శ్రీ మారేపల్లి తేజస్విని రెడ్డి ప్రిన్సిపాల్ కన్నయ్య ఉపాధ్యాయులు దేవి రావు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 272
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శుక్రవారం
ఫిబ్రవరి 27, 2026

# ముగ్గురు మంత్రులున్నా..
# మెడికల్ మాఫియా?

ఖమ్మం, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రానైట్ ఫ్యాక్టరీలు, హోటళ్లు, సినిమాలు, ప్రైవేటు కంపెనీలు, దుకాణాలు, ఇతర ఫ్యాక్టరీలు, ఇలా ఎన్నో ఉన్నాయి. ఇందులో ఎంతలేదన్నా.. కనీసం 2.5 లక్షల మంది వరకు చిరు ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తూంటారు. వీరందరూ ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) కిందకే వస్తారు. ఉద్యోగులు, కార్మికుల కుటుం బసభ్యులతో కలిపితే సుమారు 10లక్షల మందికి వైద్య సేవలు అందించాల్సిన ఈఎస్ఐ ఎందుకనో ఈ జిల్లాలో సరైన సేవలు అందించలేకపోతుంది. కేవలం ఒక్కటంటే ఒక్కటే డిస్పెన్సరీ (భద్రాచలం దగ్గర సారపాక)తో జిల్లా మొత్తానికి సేవలు అందుతున్నాయా అంటే పెదవి విరుపే సమాధానంగా కనపడుతోంది.పేరు గొప్ప.. ఊరు దిబ్బలా తయారయ్యింది ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిస్థితి. డిప్యూటీ సీఎంతోపాటు మొత్తం ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ.. ఈఎస్ఐ సేవలు అందించడంలో మాత్రం అన్ని జిల్లాల కంటే వెనుకబడే ఉంటోంది. సుమారు 10 లక్షల మంది చిరుద్యోగులకు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు సేవలు అం దించాల్సిన ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటు విషయంలో ముగ్గురు మంత్రులు ఏ మాత్రం దృష్టి సారించనట్టుగా కనపడటం లేదు.ఇందుకు ప్రధాన కారణం.. ఇక్కడ ఉన్న కార్మిక, చిరుద్యోగులు భారీగా ఉండటాన్ని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం (కార్మిక శాఖ) అదనంగా ఈఎస్ఐ డిస్పెన్సరీలను మంజూరు చేసినా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయడం లేదు. దీనితో చాలాకాలం వేచిచూసి.. మంజూరు చేసిన డిస్పెన్సరీలను సైతం కేంద్రం రద్దు చేసింది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రులపై కార్మికులు, చిరుద్యోగులు భగ్గుమంటున్నారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న కార్మిక లోకాన్ని, చిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సుమారు దశాబ్దం క్రితం (2018కి ముందు) మూడు ఈఎస్ఐ డిస్పెన్సరీలను మంజూరు చేసింది. అయితే అప్పటి ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టకపోవడంతో ఆ మూడింటినీ కేంద్రం రద్దు చేసింది. 2018లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15డిస్పెన్సరీల ఏర్పాటులో భాగంగా.. ముదిగొండలోనూ ఈఎస్ఐ డిస్పెన్సరీని కేంద్రం మంజూరు చేసింది.అయితే షరా మామూలుగా.. ఈ 15 డిస్పెన్సరీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థల సేకరణ, భవన నిర్మాణం, సిబ్బందిని నియామకం లాంటివి చేయకపోవడంతో.. ఈ డిస్పెన్సరీల ఏర్పాటు అటకెక్కింది. దీనిపై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపించిన కేంద్రం..ఈ ఏడాది జనవరిలో సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చింది. 15రోజుల్లో డిస్పెన్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంటూ అల్టిమేటం ఇచ్చింది. అయినా.. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు. దీనితో 2018లో మంజూరుచేసిన 15 డిస్పెన్సరీలను రద్దుచేస్తూ కేంద్రం ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 డిస్పెన్సరీలను రద్దయ్యాయి. వాటిటో.. ఖమ్మం జిల్లాలోని ముదిగొండలోని డిస్పెన్సరీ కూడా ఉండటంతో ఖమ్మంలోని కార్మికవర్గాలు మండిపడుతున్నాయి. హైదరాబాద్ నగరం తరువాత అత్యధిక మంది కార్మికులు, చిరుద్యోగులు ఉన్న పట్టణాల్లో ఖమ్మం కూడా ఉంది. ఈ నేపథ్యంలో గతంలోనే మూడు మంజూరైనా అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేయకపోవడం.. తాజాగా ముదిగొండలోనూ ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుపై జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకే ఆసక్తి లేకపోవడాన్ని ఇక్కడ కార్మిక వర్గాలు ఎత్తిచూపుతు న్నాయి. స్థల సేకరణ, భవన నిర్మాణం, ఉద్యోగు లను కేటయిస్తే.. వేలాదిమంది కార్మికులు.. వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే.. లక్షలాది మం దికి విస్తృతమైన సేవలు అందించే సదుపాయాన్ని మంత్రులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా అసం తృప్తి వ్యక్తమవుతోంది. ఎప్పుడో సారపాకలో ఏర్పాటు చేసిన ఒక డిస్పెన్సరీ ఉంది. అలాగే గతంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు బ్రాంచ్ ఆఫీసుగా పిలు చుకునే లోకల్ ఆఫీసు (ఖమ్మంలోని రాపర్తినగర్) మాత్రమే ఈఎస్ఐ పరిధిలో ఉన్నాయి. ఇందులోనూ డిస్పెన్సరీలో మాత్రమే వైద్యులు, సిబ్బంది, మందు లుంటాయి. ఇక లోకల్ ఆఫీసు (బ్రాంచ్ ఆఫీసు)లో ఎలాంటి వైద్య సేవలు అందవు.. మందులు అందుబాటులో ఉండవు.కొండొకచో.. వైద్యుడు వచ్చి చూసి వెళుతుంటారు. అంతకుమించి అక్కడ అందే వైద్య సేవలు ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం లాంటి చోట భారీగా ఉన్న కా ర్మికులు, చిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం డిస్పెన్సరీలను మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో అవికూడా రద్దు కావడంతో.. జిల్లా నాయకత్వంపై సర్వత్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. డిస్పెన్సరీ ఏర్పాటు అనేది చిన్న అంశంగా బయటకు కనపడుతుందని, ఒకవేళ డిస్పెన్సరీని ఏర్పాటు చేస్తే.. ఖమ్మం జిల్లాలోని వేలాది మంది కార్మికులు, చిరుద్యోగులు, వారి కుటుంబాలతో కలిపి సుమారు 10లక్షల మంది వరకు ప్రైవేటు ఆసుపత్రులకు దూరం అవుతారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో ఒక్క పైసా లేకుండా చికిత్సలు అందిస్తారు. ఒకవేళ వ్యాధి తీవ్రతను బట్టి.. హైదరాబాద్‌లోని ఈఎస్ఐ వైద్య కళాశాలకు, ఆసుపత్రికి రిఫర్ చేస్తారు.దీనివల్ల ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగులు తగ్గిపోయి.. రూ. కోట్లు నష్టపోతామనే ఉద్దేశంతోనే మెడికల్ మాఫియా చాపకింద నీరులా ప్రభుత్వ పెద్దలను ప్రభావితం చేసి డిస్పెన్సరీని ఏర్పాటు చేయకుండా అడ్డుకుందని గట్టిగా అనుమానిస్తున్నారు. అయితే కార్మికులు, చిరుద్యోగుల దృష్టిలో.. ప్రస్తుతం ఏచిన్న వైద్య సేవలు అందాలన్నా.. ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయించాల్సి వస్తోంది. దీనికి రూ. వేలల్లో ఖర్చువుతోంది. అదే ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటుచేస్తే.. పూర్తి ఉచితంగానే వైద్యసేవలు, మందులు, డ్రగ్స్ అందుతాయని వారంటున్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల ద్వారా ఉచితంగా వచ్చే వైద్యసేవలు అందకుండా అడ్డుకున్న మెడికల్ మాఫియాపై, అచేతనంగా ఉన్న ముగ్గురు మంత్రులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కార్మికులు, చిరుద్యోగులు భారీ సంఖ్యలో ఉండటంతో.. ఖమ్మం పట్టణంలో ప్రతి గల్లీకి ఒక ప్రైవేటు ఆసుపత్రి కనిపిస్తుంది. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా భారీగా ప్రైవేటు ఆసుపత్రులు ఎప్పుడూ రోగులతో కిటకిటలాడుతూ కనపడుతుంటాయి. వాస్తవానికి ఇక్కడికి వచ్చేవారిలో 50 శాతం కంటే ఎక్కువ మంది రోగులు కార్మికులు, చిరుద్యోగులు, చిరువ్యాపారులు, వారి కుటుంబ సభ్యులే ఉంటారు. అంటే వీరందరూ ఈఎస్ఐ పరిధిలోకి వస్తారన్నమాట. తాజాగా ముదిగొండలో మంజూరుచేసిన డిస్పెన్సరీని కూడా రద్దు చేయడంతో.. ఈ ప్రభావం కార్మికులపైనే ఎక్కువగా పడుతుందని వారంటున్నారు. అయితే మంజూరైన డిస్పెన్సరీలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేయలేకపోతుందనే అనుమానాలు వీరిని తొలుస్తున్నాయి. పరిస్థితి చూస్తే.. ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు అయితే.. ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా తగ్గి..ప్రైవేటు ఆసుపత్రుల వ్యాపారం దెబ్బతింటుందని, ఈ నేపథ్యంలోనే మెడికల్ మాఫియా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెచ్చి.. డిస్పెన్సరీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం విముఖత చూపించి ఉంటుందని కార్మిక వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి.



## మంగళగౌరి షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

హైదరాబాద్లోని జూబీహిల్స్ రోడ్ నెం.36లో భారీ అగ్నిప్రమా దం చోటు చేసుకుంది. మంగళగౌరి షోరూమ్లో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగిసిపడుతున్న పడుతుండటం తో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని మంటలపు అదుపులోకి తెచ్చారు. ముందుగా మంటలు షోరూమ్ బయట సెట్కి అంటుకున్నట్లు సమాచరం. మంటలు భారీగా చెలరేగడంతో పక్కనున్న షాపుల కు కూడా అంటుకున్నాయి., వెల్డింగ్ పనులు చేస్తుండగా, మంట లు అంటుకున్నట్లు సమాచారం. మంటలు ఇతర షాపులకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మాల్ యజమాన్యం చెబుతుంది.

## రాజంపేట లాడ్జిలో అగ్ని ప్రమాదం.. వ్యక్తి సజీవ దహనం

కడప, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

రాజంపేట పట్టణం రైల్వే స్టేషన్ రోడ్ లోని దీప్ లాడ్జిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షాక్ సర్క్యూట్ తో రాత్రి ఒంటి గంటకు మంటలు వ్యాపించాయి. లాడ్జిలో ఉన్న 39 మంది భయాందోళనలతో పరుగులు తీసారు. దట్టంగా అలుముకున్న పొగకు మొదటి ఫ్లోర్ నుంచి కిటికీల ద్వారా పలువురు కిందకు దూకారు. రాక పోకలకు ఒకే దారి ఉండడంతో తొక్కిసలాట జరిగింది. అగ్నిమాపక సిబ్బంది బాధితులను నిచ్చినల ద్వారా కిందకి దింపారు. ఒక వ్యక్తి మంటలకు సజీవదహనం అయ్యాడు. మృతుడు శ్రీనివాసులు (35) రాజంపేట సూపర్ కే మార్ట్ ఉద్యోగిగా గుర్తించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్ పి మనోజ్ కుమార్ హెగ్డే, ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అస్వస్థతకు గురైన వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం

విజయవాడ, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం మొదలుకానుంది. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకగా తీసుకుని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు వ్యూహరచన చేసింది. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చిచ్చు రేపుతోంది. ఈ సున్నితమైన అంశంపై శాసనసభలో సుదీర్ఘ చర్చకు రంగం సిద్ధమైంది. కేవలం ఆరోపణలతో సరిపెట్టకుండా, ఆధారాలతో సహా వైసీపీ వైఫల్యా లను ఎండగట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుంది.వైసీపీ అధికారంలోకి రాగానే చేసిన నెయ్యి కల్తీ నుంచి అ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ఇచ్చిన నివేదికతో సహా ప్రస్తుతం విచారణ జరుపుతున్న ఏకసభ్య కమిషన్ వరకు ప్రతి అంశాన్ని ప్రభుత్వం సభ ముందు ఉంచనుంది. గత ప్రభుత్వ హయాంలో హిందూ ధర్మానికి, భక్తుల మనోభావాలకు జరిగిన ద్రోహాన్ని సా క్ష్యాధారాలతో నిరూపించడమే లక్ష్యంగా పాలక పక్షం అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలు, తక్కువ ధరకు నెయ్యి సరఫరా వెనుక ఉన్న మతలబులను బయటపెట్టడం ద్వారా ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది. తప్పును ఒప్పుకోకుండా తిరిగి హెరిటేజ్ సంస్థపై, ముఖ్యమంత్రి కుటుం బంపై వైసీపీ చేస్తున్న ఎదురుదాడిని తిప్పికొట్టేందుకు అసెంబ్లీని సరైన వేదికగా ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చే ధైర్యం చేస్తారా అన్నది చర్చనీయాం శంగా మారింది. సభలో చర్చ జరిగితే వాస్తవాలు బయటకు వస్తాయని, అది తమ రాజకీయ మనుగడకే ప్రమాదమని వారు ఆందోళన చెందుతున్నారు. శాసనసభకు గైర్హాజరై, శాసనమండ లిలో మాత్రం నిరసనల పేరుతో కాలయాపన చేసి బయటకు వెళ్లిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తు న్నారు. చర్చలో పాల్గొంటే సమాధానం చెప్పుకోలేక, పాల్గొనకపోతే పారిపోయారన్న ముద్ర పడుతుందన్న సందిగ్ధంలో ఆ పార్టీ నేతలు ఉన్నారు.హిందూ ధర్మంపై దాడులు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటే అది మరిన్ని అనర్థాలకు దారితీస్తుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని చట్టపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని చూస్తోంది. అందుకే ఈ వారంలోనే శాసనసభతో పాటు శాసనమండలిలో కూడా దీనిపై చర్చను చేపట్టాలని నిర్ణయించింది. ప్రజలకు అసలు నిజాలు తెలిస్తేనే తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట పడుతుందని కూటమి నేతలు భావిస్తున్నారు. ప్రజలకు నిజాలు తెలియచేయడమే లక్ష్యంగా శాసనసభలో చర్చలు జరగనున్నాయి.

## గ్రేటర్ విశాఖపై గురి

విశాఖపట్టణం, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

సాధారణంగా ఉత్తరాంధ్ర అంటే తెలుగుదేశం పార్టీ అధిపత్యముంటుంది. ఒకటి రెండు సార్లు తప్పించి ఆ పార్టీదే హవా. విశాఖ నగరం గురించి చెప్పనవసరం లేదు. తెలుగుదేశం పార్టీకి ఆ నగరం కంచుకోట. కానీ ఒక విషయంలో మాత్రం తీరని లోటు. గ్రేటర్ విశాఖపట్నం మాత్రం ఆ పార్టీకి చిక్కలేదు. అప్పుడెప్పుడో ఐదేళ్లపాటు మాత్రం ఆ పార్టీ గ్రేటర్ విశాఖ ను ఏలింది. కానీ తరువాత మాత్రం చిక్కలేదు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని స్వాధీనం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిచి గ్రేటర్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. అయితే టిడిపి తో పాటు మిత్రపక్షాలైన జనసేన, బిజెపి సైతం విశాఖపట్నం పీఠాన్ని ఆశిస్తున్నాయి. ఆ దిశగా పావులు కదుపుతున్నాయి.రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ విశాఖపట్నం. 98 డివిజన్లతో గ్రేటర్ విశాఖ ఉంది. అయితే శివారు ప్రాంతాలను కలుపుతూ 150 డివిజన్లుగా మార్చాలన్న ఆలోచన ఉంది. ముఖ్యంగా భీమిలి, అనకాపల్లిలోని గ్రామీణ మండలాలను కూడా కలుపుతారని ఎప్పటినుంచో టాక్ ఉంది. ఇవన్నీ జీవీఎంసీలో కలిస్తే మరో 25 డివిజన్లు పెరుగుతాయి. జీవీఎంసీని 150 వార్డులుగా పెంచాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అయితే ఈ డివిజన్ల చేర్పుల ప్రక్రియ అంత ఈజీగా తేలేలా లేదు. మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.ఇటీవల అవిశ్వాసం పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని అందుకుంది టిడిపి. మరోసారి ఆ పదవిని చేజిక్కించుకోవడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు జీవీఎంసీ మేయర్ పీఠం కోసం కూటమిలో అప్పుడే చర్చ ప్రారంభం అయింది. విశాఖ తొలి మేయర్ పీఠం బిజెపి దక్కించుకుంది. 1987లో టిడిపి గెలిచింది. 1995, 2005,2007 లో వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 2021 లో జరిగిన ఎన్నికల్లో మాత్రం వైసిపి మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. నాలుగేళ్లపాటు మేయర్ గా వైసీపీకి చెందిన హరి వెంకట కుమారి కొనసాగారు. గత ఏడాది ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీనివాస్ రావు మేయర్ అయ్యారు. ఏడాది మార్చితో జీవీఎంసీ పాలకవర్గం పదవీకాలం పూర్తి కానుంది. విశాఖ నగరంలో యాదవ సామాజిక వర్గం అధికం. ఆ సామాజిక వర్గం వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక కోణంలోనే యాదవ వర్గానికి చెందిన హరి కుమారిని నియమించింది. అయితే ఇప్పుడు ఆమెను తొలగించి శ్రీనివాసరావు అయ్యారు మేయర్ గా. ఈసారి మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి మేయర్ పదవి కట్టబెట్టాలన్న డిమాండ్ టిడిపి నుంచి వినిపిస్తోంది. ఇంకోవైపు కాపులు, మత్స్యకారులు, నాగవంశీయులు కూడా మేయర్ పీఠానికి పోటీ పడుతున్నారు.. జనసేన సైతం ఇక్కడ మేయర్ పీఠాన్ని ఆశిస్తోంది. బిజెపికి సైతం విశాఖ నగరంలో బలం ఉంది. దీంతో మేయర్ పదవిని రెండున్నర ఏళ్ల పాటు పంచాలని.. డిప్యూటీ మేయర్ పదవులను మూడు పార్టీలు సమానంగా పంచుకోవాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. చూడాలి గ్రేటర్ విషయంలో కూటమి ఎలా ముందుకు వెళ్తుందో..

## కేరళ స్టోరీ2 విడుదలపై హైకోర్టు స్టే

తిరువనంతపురం, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

ది కేరళ స్టోరీ-2 సినిమా విడుదలపై కేరళ హైకోర్టు స్టే విధించింది. సినిమాలో వివాదాస్పద అంశాలున్నాయని పేర్కొంది. మూవీ చూడకుండానే సెన్సార్ బోర్డు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సినిమా మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా ఉందంటూ దాఖలైన పిటిషన్లపై రెండు రోజుల క్రితం హైకోర్టు లో విచారణ జరిపింది. సినిమా చూశాకే నిర్ణయం చెబుతామన్నది. ఈక్రమంలోనే సినిమా చూసిన తరువాత స్టే ఇచ్చింది.

## బాలయ్య, నాగబాబుకు మంత్రి పదవులు?

విజయవాడ, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

పొలిటికల్ గ్యాసిప్స్ అనేవి సర్వసాధారణం. ఎన్నికలతో పని లేకుండా ఇవి వినిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విషయంలో ఒక వార్త వైరల్ అవుతోంది. త్వరలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారు అన్నది ఈ వార్త సారాంశం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వబోతున్నారనే వార్త పొలిటికల్ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే జరిగితే నందమూరి అభిమానులకు శుభవార్త. అయితే అదే సమయంలో కొన్ని రకాల సమీకరణాల దృష్ట్యా.. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా అనే చర్చ నడుస్తోంది.ఏపీ రాజకీయాలతో పాటు సినిమా రంగాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ నట వారసుడిగా తెరపైకి వచ్చారు బాలకృష్ణ. సినిమా రంగంలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తొలిసారిగా హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. హిందూపురం అంటే నందమూరి కుటుంబానికి పెట్టని కోట. అటువంటి చోట హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ముచ్చటగా మూడోసారి గెలిచేసరికి బాలకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీలో నందమూరి ఫ్యామిలీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోయిందన్న విమర్శ రాజకీయ ప్రత్యర్థుల నుంచి వినిపిస్తూ ఉంటుంది. కానీ అటువంటిదేమీ పట్టించుకోరు నందమూరి బాలకృష్ణ. తన సినిమాలు తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా హిందూపురం నియోజకవర్గానికి మాత్రం దగ్గరగానే ఉంటారు. ఇటీవల బాలకృష్ణ భార్య వసుంధర దేవి సైతం తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తు వస్తున్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు నందమూరి కుటుంబాభిమానులు కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే క్యాబినెట్లో బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారు. బావ చంద్రబాబు సీఎం గా ఉన్నారు. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తారన్న ఆలోచన చంద్రబాబులో ఉంది. ఇటువంటి నేపథ్యంలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇస్తారా? అనేది ఒక అనుమానం. త్వరలో మెగా బ్రదర్ నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబును ఎమ్మెల్సీ చేశారు. విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయం. అయితే మెగా కుటుంబంలో ఇద్దరికి ఇచ్చి.. నందమూరి కుటుంబంలో ఒకే ఒక్కడుగా ఉన్న బాలకృష్ణకు ఇవ్వకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అంచనాలు ఉన్నాయి. పైగా నందమూరి కుటుంబాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదన్న విమర్శకు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా చెక్ చెప్పవచ్చు. అందుకే ఈసారి మంత్రి పదవి బాలకృష్ణ కు ఖాయం అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. వీలైనంత త్వరగా పెండింగ్ సినిమాలు పూర్తి చేసి.. రాజకీయంగా యాక్టివ్ కావాలని చూస్తున్నారు బాలకృష్ణ. మెగా ఫ్యామిలీతో పాటు నందమూరి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. ఆ రెండు కుటుంబ అభిమానులతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు స్కెచ్ వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

## బీఆర్ఎస్ క్యాడర్‌లో జోష్ నింపేందుకు
## వరుస పర్యటనలతో కేటీఆర్ బిజీబిజీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 26:

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు బీఆర్ఎస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డింది. కానీ గెలుపు ముగింట బోల్తాపడింది. కేవలం 17 మున్సిపాలిటీలకు మాత్రమే పరిమితం అయింది. 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా ఒక్క కార్పొరేషన్ ను గులాబీ పార్టీ దక్కించుకోలేదు. దీంతో క్షేత్ర స్థాయిలో ఏం జరిగింది అనే దానిపై గులాబీ అధిష్టానం ఆరా తీస్తోంది. దీంతో ఫలితాల నుంచి తేరుకుని క్యాడర్ లో ఉత్సాహం నింపేందుకు గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుస పర్యటనలు చేస్తున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికల కంటే ముందే ఇంఛార్జిలను నియమించినప్పటికీ మాజీ, తాజా ఎమ్మెల్యేలే టిక్కెట్ల విషయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో మాజీ ఎమ్మెల్యేలపై వ్యతిరేకతతోనే పార్టీ ఓడిపోయిందని చర్చజరుగుతుంది. ఏడు 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. కానీ ఏ ఒక్క కార్పొరేషన్ లోనూ విజయం సాధించ లేకపోయింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒక మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లోనే 15 డివిజన్లలో విజయం సాధించింది. కొత్తగూడెంలో 60 డివిజన్లలో 8 స్థానాల్లో, కరీంనగర్ లో 66 డివిజను ఉంటే 9 డివిజన్లలో బీఆర్ఎస్ గెలిచింది. రాష్ట్రంలోని 4 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ ఖాతా తెరవలేదు. కోస్గి,మక్తల్, ధర్మపురి, బైంసా మున్సిపాలిటీల్లో ఒక స్థానంలోను విజయం సాధించలేదు. ధర్మపురిలో 15 వార్డులు, కోస్గిలో 16 వార్డులు ఉండగా అన్నింటిలోనూ కాంగ్రెస్ కీన్ స్వీప్ చేసింది. 13 మున్సిపాలిటీల్లో గులాబీ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం అయింది. ఇక ఎల్లారెడ్డి, యాదగిరిగుట్ట, వడ్డేపల్లితో పాటు సుల్తానాబాద్, పెద్దపల్లి, నందికొండ, మంథని, మధిర,



కొడంగల్, హాలియా, చొప్పదండి, భూత్పూర్, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో ఒక్కోవార్డులోనే బీఆర్ఎస్ విజయం సాధించింది. పార్టీ బలంగా ఉందని అంటున్న అర్బన్ ప్రాంతాల్లోను గులాబీ పార్టీ ఓడిపోవడంతో నేతలు, క్యాడర్ మధ్య సమన్వయ లోపం మరోసారి బయటపడింది. .మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పీడ్ పెంచారు. వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం జిల్లాల్లో పర్యటించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించారు. ఆ తర్వాత కుమ్మెర మల్లన్న ఘటనలో బాధిత కుటుంబాన్ని నాగర్ కర్నూల్ వెళ్లి ఓదార్చారు.ఖమ్మం నగరంలో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారి ఇళ్లను కూల్చివేయడంతో నిరాశ్రయులను ఇతర బిఆర్ఎస్ నేతలతో కలిసి గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో ఉండాలని కేటీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**